RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 08 పేజీలు - 08 శనివారం 06 డిసెంబర్ 2025

## కోకాపేటలో మరికొంత భూమి వేలం

### - ఎకరాకు రూ.77 కోట్ల 75 లక్షలకు పలికిన ధర

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5 :** కోకాపేట భూములు భూములకు ఉన్న డిమాండ్ ప్రస్తుతం తెలంగాణలో ఎక్కడా లేదు. వేలంలో హెచ్ఎండిఎకు కోట్లు కురిపిస్తున్నాయి. ఇటీవల నిర్వహించిన వేలంలో ఎకరాకు రూ.151 కోట్లు పలికి రికార్డు సృష్టించిన భూములు.. నాలుగో విడతలో కూడా భారీగా అమ్ముడుపోయాయి. శుక్రవారం కోకాపేట గోల్డెన్ మైల్ లోని 1.98 ఎకరాలకు ఈ వేలం వేశారు అధికారులు. వేలంలో ఎకరాకు రూ.77 కోట్ల 75 లక్షలకు దక్కించుకుంది ప్రైవేట్ ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్ సంస్థ. 1.98 ఎకరాలకు వేలంగా వేయగా.. రూ.154 కోట్లు పొందించినట్లు ప్రకటించింది. ఈసారి నాలుగు విడతల్లో విడతల్లో కోకాపేట లో 29 ఎకరాలకు 3,862 కోట్ల రూపాయలు పొందింది.



## భారత్,రష్యాల శాంతిమార్గం

- భారత్ ఎల్లప్పుడూ శాంతిపక్షమే
- దైత్యంతోనే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాల పరిష్కారం
- పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 5:** శాంతిపక్షానే భారత్ నిలుస్తుందని, ఉక్రెయిన్ సంక్షోభాన్ని శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సహకరిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ తో శుక్రవారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రధాని పాల్గొన్నారు. మిగతా2లో...

## భారత్‌తో బంధం మరింత బలోపేతం

- భారత్-రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం
- ఇరుదేశాల మధ్య మరింత వాణిజ్య సహకారం
- అమెరికా ఆంక్షలు ఉన్నా చమురు రవాణా ఆగదు
- అణువిద్యుత్ తదితర రంగాల్లో సహకారం కొనసాగిస్తాం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌తో కలిసి నడుస్తాం
- ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోడీ సూచనలు స్వాగతిస్తున్నాం
- మోడీతో భేటీలో సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్



2లో

## రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ:డిసెంబర్ 5 :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ కీలక ప్రకటన చేసింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 5.5 శాతం నుంచి 5.25 శాతానికి రెపో రేటు తగ్గించారు. మూడు రోజుల పాటు సాగిన మానిటరీ పాలసీ కమిటీ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. రెపో రేటు తగ్గింపు అంశాన్ని ఆయన ఇవాళ ప్రకటించారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. మరింత చౌకగా రుణాలు పొందే అవకాశం ఉంటుంది. జూన్‌లో జరిగిన ఎంపీసీ మీటింగ్‌లో రెపో రేటును 6 శాతం నుంచి 5.5 శాతానికి తగ్గించారు.

## రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా

# ఢిల్లీ వెళతా...

● ప్రధానిని, కేంద్రమంత్రులను కలుస్తూనే ఉంటా... ● నిధులు, అనుమతుల కోసం సిఎంగా నా బాధ్యత

● నాకు ఓపిక ఉంది..కొట్లాడే దమ్ముంది ● నర్సంపేట సభలో సిఎం సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/వరంగల్,డిసెంబర్ 5:** ఢిల్లీ పర్యటనలు, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలవడంపై ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న విమర్శలను సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా తిప్పికొట్టారు. సిఎంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని, మంత్రులను కలవడం ధర్మమని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా. నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత అన్నారు. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుందని సిఎం రేవంత్ అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా నర్సంపేట బహిరంగ సభలో మిగతా2లో...



## ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

# మా లక్ష్యం

- అర్బన్ ఏరియాల్లో కూడా బహుళ అంతస్థుల నివాసాలు
- హిల్ట్ పాలసీపై కెటిఆర్‌వి అర్థం లేని విమర్శలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5 :** తమ ప్రభుత్వం వచ్చాక పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించే బాధ్యత తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే మూడేళ్లలో అర్బన్ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం. ఇక్కడ జీ ప్లస్ త్రీ, జీ ప్లస్ ఫోర్ విధానంలో నిర్మిస్తాం. మధ్యతరగతి వర్గాలకూ మంజూరయ్యేలా చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 3.82 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని పొంగులేటి తెలిపారు. రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని మిగతా2లో...

## హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5 :** హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల మిగతా2లో...



## కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** ఇండిగో విమానాల సర్వీసుల రద్దు వ్యవహారం కొలిక్కి వస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రెండు రోజులుగా రద్దయిన సర్వీసులు క్లియర్ మిగతా2లో...

## చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

### - గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వాన పత్రిక అందచేత



2లో



## కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

### మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని వ్యాఖ్య

**తొలి అక్షరం/గజ్వేల్,డిసెంబర్ 5 :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల జోష్ ఊపందుకుంది. తొలి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్నది. అయితే పలు గ్రామాల్లోని ప్రజలు తమ గ్రామం అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఈ క్రమంలో ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీలకు సర్పంచ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మిగతా2లో...

## సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

- బిసి రిజర్వేషన్లతో మోసం వల్లే అతను ఆత్మహత్య
- అతని కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి
- బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు డిమాండ్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5 :** సాయిఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్య తని బిఆర్ఎస్ ఆరోపించింది. బిసి రిజర్వేషన్ల పేరుతో మోసం చేయడం వల్లనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడని విమర్శించింది. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి చేసిన దారుణమైన మోసానికి సాయి ఈశ్వర్ అనే యువకుడి నిండు ప్రాణం బలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీకి కాంగ్రెస్ సర్కారు తూట్లు పొడవడాన్ని మిగతా2లో...

# భారత్,రష్యాల శాంతిమార్గం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం ప్రధాని మాట్లాడుతూ, దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, దౌత్యం ద్వారానే రష్యా, ఉక్రెయిన్‌లు విభేదాలను పరిష్కరించుకుంటారనే నమ్మకం తనకు ఉందని చెప్పారు. భారత్, రష్యా కలిసి ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దామని పుతిన్‌తో అన్నారు. ఉక్రెయిన్ సంక్షోభం మొదలైనప్పటి నుంచి పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచి ప్రతి విషయాన్ని తమతో పంచుకుందని మోదీ అన్నారు. ఇరుదేశాల మధ్య నమ్మకం అనేది గొప్ప బలమని, ఇదే విషయాన్ని తాము పదేపదే చెబుతూ వచ్చామని, ప్రపంచానికి కూడా తెలియజేశామని అన్నారు. ఇటీవల కాలంలో గ్లోబల్ నేతలతో తాను ఎప్పుడు మాట్లాడినా ఇండియా తటస్థం కాదనీ, ఇండియాకు స్పష్టమైన వైఖరి ఉందని, శాంతియుతంగా జరిగే ఏ పరిష్కారానికైనా తమ మద్దతు ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పామని మోదీ తెలిపారు. భారత్–రష్యా మధ్య భాగస్వామ్యానికి ఇంధన భద్రత అనేది బలమైన స్తంభం వంటిందని, పరస్పర లాభదాయక సహకారాన్ని తాము కొనసాగిస్తామని మోదీ చెప్పారు. సివిల్ న్యూక్లియర్ ఎనర్జీలో తమ భాగస్వామ్యం దశాబ్దాల నాటిదని, క్రిటికల్ మినిరల్స్ అంశంలోనూ పరస్పర సహకారం తప్పనిసరని అన్నారు. ఆర్థిక సహకారం పెంపునకు విజన్ 2023 డాక్యుమెంట్‌పై ఉభయదేశాలు సంతకం చేసినట్టు చెప్పారు. ఇండియా–రష్యా బిజినెస్ ఫోరంలోనూ ఈరోజు తామిరువురూ పాల్గొంటామని, ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసేందుకు ఇది వేదిక అవుతుందని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. కాగా, ఉక్రెయిన్‌తో శాంతియుత పరిష్కారానికి తాము పని చేస్తున్నట్టు పుతిన్ కూడా ప్రధాని మోదీకి తెలిపారు. కాగా, దీనికి ముందు పుతిన్‌కు రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. తన పర్యటనలో భాగంగా రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పుతిన్ నివాళులర్పించారు. మోడ్రన్ ఇండియా వ్యవస్థాపకుల్లో ఒకరిగా, గొప్ప ఫిలాసఫర్‌గా, మానవతావాదిగా మహాత్మాగాంధీ నిలిచారని, ప్రపంచ శాంతికి ఎనలేని కృషి చేశారని పుతిన్ అక్కడి విజిటర్స్ బుక్‌లో రాశారు. స్వేచ్ఛ, మంచితనం, మానవత్వంపై మహాత్మాగాంధీ ఆలోచన నేటికీ నిత్య నూతనమని గుర్తుచేసుకున్నారు.

# భారత్‌తో బంధం మరింత బలోపేతం

తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 5 : టెర్రరిజా నికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భారత్‌తో కలిసి నడుస్తామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. టెర్రరిజాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు భారత్‌కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ, పుతిన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ.. 'మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్ ఆతిథ్యం ఎంతో సంతోషాన్నిచ్చింది. అనేక అంశాల్లో ఇరుదేశాల మధ్య అవగాహన కుదిరింది. విభిన్న అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నాం. భారత్–రష్యా మధ్య 64 బిలియన్ డాలర్ల వ్యాపారం జరిగింది. ఇరుదేశాల మధ్య ట్రేడ్ మరింత పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయిల్ సహా అన్ని రంగాల్లో సహకారం అందిస్తాం. ఉమ్మడి ప్రాజెక్టులు, సాంకేతిక అంశాల్లో పరస్పర సహకారం ఉంటుంది. సొంత కరెన్సీల్లో ఇరుదేశాల మధ్య వాణిజ్యం జరుగుతోంది. కొడంకుళం అణువిద్యుత్ ప్రాజెక్టుకు సహకరిస్తాం. విద్యుత్ రంగంలో ఖర్చు తగ్గింపునకు సాయం అందిస్తాం. భారత్‌తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌కు నిరంతరంగా ఇంధనాన్ని సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందని అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. వచ్చే ఏడాది భారతదేశం బ్రిక్స్ అధ్యక్ష పదవిని చేపడుతుందన్నారు. భారత్‌కు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపటానికి ప్రధాని మోదీ ఎంతో ప్రయత్నిస్తున్నారని చెప్పారు. యుద్ధం ఆపే ప్లాన్ గురించి తనకు వివరించి చెప్పారని అన్నారు. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్– రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా భారత్–రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు. మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్– రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కో లోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు. భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

# రాష్ట్రం కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీ వెళతా...

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి మాట్లాడారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క–సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, దాశరథి కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది. అభివృద్ధిపథంలో సాగాలంటే ఎడ్యుకేషన్,ఇరిగేషన్,కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం అని వివరించారు. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూసేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం అన్నారు. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క, సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణమవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమానులుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోందన్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళ్లు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గగత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. హిల్ట్‌పాలసీ పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# వివిధ రాష్ట్రాల్లో మంత్రుల పర్యటన

## గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికలు అందచేత

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 5 : ఈనెల 8,9 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్–2047 గ్లోబల్ సమ్మిట్ కు హాజరవ్వాలని వివిధ రాష్ట్రాల్లో పర్యటించిన మంత్రులు ఆయా సిఎంలకు ఆహ్వానాలు అందించారు. డిప్యూటి సిఎం జా÷–ఖండ్ సిఎంను ఆహ్వానించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను, తమిళనాడు సిఎం స్టాలిన్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించారు. న్యూఢిల్లీలోని జమ్ముకశ్మీర్ హౌస్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాను శుక్రవారం మంత్రి ఉత్తమ్ కలిశారు. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన ఆహ్వాన పత్రికను జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాకు ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. అలాగే స్టాలిన్‌కు కూడా పత్రికను అందించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్?–2047 విజన్? డాక్యుమెంట్?ను రూపొందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. నీతి అయోగ్? సలహాలు సూచనలతో పాటు.. అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒమర్ అబ్దుల్లాకు వివరించారు.ఈ సందర్భంగా సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కి ఆహ్వానించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి, స్వయంగా ఆహ్వానపత్రాన్ని అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యక్షంగా హాజరు కాలేకపోతున్నానని కానీ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆశిస్తున్నానని అన్నారు. అదేవిధంగా హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నానని చెప్పారు.

# హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని హైకోర్టుకు ఆయన తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోర్టుకు విన్నవించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. వెంటనే రిప్లైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకి వాయిదా వేసింది హైకోర్టు.

# కొలిక్కి వస్తున్న ఇండిగో వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాయని వెల్లడించారు. నేటి నుంచి ఎయిర్‌పోర్టుల్లో సాధారణ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రద్దీ లేదా వేచి ఉండే పరిస్థితి ఉండదని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే మొదలుపెట్టగలిగే అన్ని కార్యకలాపాలను ప్రారంభించాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు. పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావడం తమ తక్షణ కర్తవ్యమని మంత్రి తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ÷÷–లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు, షెడ్యూలింగ్ నెట్‌వర్క్‌ను తాము నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. అన్ని విమానయాన సంస్థలు నిబంధనలు సరిగా పాటిస్తున్నాయో, లేదో నిర్ధారిస్తామని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడ, ఎలా తప్పు జరిగిందో తెలుసుకోవడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేశామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. బాధ్యులైన వారిపై తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు, వృద్ధులు, పాలిచ్చే తల్లులు, వికలాంగులకు విమానయానంలో ప్రాధాన్యం ఇవ్వాలని అన్ని ఎయిర్‌పోర్ట్, ఎయిర్‌లైన్ ఆపరేటర్లను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

# చంద్రబాబును కలిసిన మంత్రి కోమటిరెడ్డి

తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్ 5: చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్ అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిశారు. ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఇరు రాష్ట్రాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు సీఎం చంద్రబాబును ఆహ్వానించేందుకు తాను అమరావతికి వచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటయ్యాక పక్కనే రహేజా మైండ్ స్పేస్‌లో ఐదు లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని వివరించారు. బెంగళూరు తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో రెండో స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోందని.. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఏపీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత చంద్రబాబు నాయుడును ఆహ్వానించేందుకు వచ్చానని తెలిపారు. సీఎం చంద్రబాబు తప్పకుండా సమ్మిట్‌కు హాజరవుతారనే తాము భావిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో కోకాపేట ఏరియాలో భూముల విలువ రూ.100 కోట్లు పలుకుతున్నాయని వివరించారు. అందుకే ఆదిభట్ల వద్ద ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని తెలిపారు. ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థుల్లో స్కిల్స్ ఉండటం లేదని... వారికి పలు అంశాలపై అవగాహన కల్పించేలా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

# కెసిఆర్‌తో ఏకగ్రీవ సర్పంచ్‌ల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అధినేత కేసీఆర్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామ పంచాయతీల సర్పంచులు కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.తనను కలిసిన గ్రామస్తులతో కేసీఆర్ మాట్లాడుతూ.. మనకు అన్ని కాలాలు అనుకూలంగా వుండవని అన్నారు. కొన్ని కొన్ని సమయాల్లో కష్టాలు వస్తాయి వాటికి వెరవకూడదన్నారు. మల్లా మన ప్రభుత్వమే వస్తుంది. తెలంగాణ పల్లెలకు తిరిగి మంచిరోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడిదాకా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో స్వయంశక్తితో పల్లెలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు నడవాలని సూచించారు. ఇప్పుడు నూతనంగా ఎన్నికైతున్న సర్పంచులు గొప్ప ఆలోచనలతో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రణాళికలు రచించుకోవాలన్నారు. గంగదేవిపల్లి లాంటి అభివృద్ధి చెందిన స్వయం సహాయక గ్రామాలను ఆదర్శంగా తీసుకొని, ప్రజల భాగస్వామ్యంతో కమిటీలు వేసుకొని, మన పని మనం చేసుకుంటూ, మన ప్లలె అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఎవరో ఏదో చేస్తారని ఏదో ఇస్తారని ఆశలు పెట్టుకొని ఆగం కావద్దని కేసీఆర్ తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో తమ ప్లలెలను సామాజిక ఆర్థిక స్వయం సమృద్ధి కేంద్రాలుగా తీర్చి దిద్దుకోవాలని కేసీఆర్ కోరారు.

# సాయి ఈశ్వర్ మరణానాకి ప్రభుత్వానిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేకే ఈశ్వర్ ఆత్మాహుతి చేసుకున్నాడని తెలిపారు. పంచా యతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు కేవలం 17 శాతానికే కుదించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు వెన్నుపోటు పొడిచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని కేటీఆర్ అన్నారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరిట సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాక్షస రాజకీయ క్రీడలో తమ్ముడు సాయి ఈశ్వర్ బలైపోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. బీసీ బిడ్డ ఆత్మబలిదానానికి కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ఎన్నటికీ క్షమించదని తెలిపారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి అధికార దాహానికి బలైన ప్రాణం ఇది అని పేర్కొన్నారు. సాయి ఈశ్వర్ ఆత్మకు శాంతి కూరాలని ఆ దేవుడిని హరీశ్‌రావు ప్రార్థించారు. బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని సాయి ఈశ్వర్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తీన్మార్ మల్లన్నను కలవడానికి వెళ్లిన సాయిఈశ్వర్ గురువారం సాయంత్రం.. ఆయన ఆఫీసు ముందు పెట్రోల్ పోసుకుని నిప్పటించుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న వారు మంటలను ఆర్పివేసి సాయిఈశ్వర్‌ను గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించడంతో శుక్రవారం సాయిఈశ్వర్ ప్రాణాలు కోల్పోయాడు.


## ఎస్జీఎఫ్ క్రీడల్లో ఏకశిల విద్యార్థులు అదరగొట్టారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఏకశిల ఆల్ రౌండ్ షో: 10కి పైగా విభాగాల్లో విజయాలు

**విద్యార్థి క్రీడాకారులను అభినందించిన ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 5:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్జీఎఫ్ నిర్వహించిన రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో ఐనవోలు ఏకశిల విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనతో విజయకేతనం ఎగురవేశారు.ఒకే పాఠశాల నుంచి బాలబాలికలు పలు క్రీడాంశాల్లో సత్తా చాటడం విశేషం.ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-14 మరియు అండర్-17 విభాగాల్లో ఏకశిల విద్యార్థులు.ఫుట్‌బాల్, హాకీ, బేస్ బాల్, నెట్ బాల్ వంటి కీలక క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.అంతేకాక, హై జంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, ఖో ఖో, కబడ్డీ, క్రికెట్ వంటి పోటీల్లో కూడా తమ అద్వితీయ ప్రతిభను కనబరిచారు.ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి శుక్రవారం ఐనవోలులోని టెక్నో పాఠశాలలో విజేత విద్యార్థులకు ఘనంగా షీల్డులు బహుకరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, క్రీడలతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా లక్ష్యం. అందుకే విద్యార్థులకు అన్ని వసతులను కల్పించి ప్రోత్సహిస్తున్నాము" అని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుల ఇంచార్జి నర్సయ్య, పీఈటీలు రజినీకర్, రాజేష్, రవీందర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై కీలక సమీక్ష తొర్రూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు తొర్రూర్ తహసిల్దార్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రిటర్నింగ్ ఆఫీసర్ల ఆర్వోతో సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబపస్తం) డిసెంబర్ 5:** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఎంపీడీవో వెంకటేశ్వర్లు మరియు తహశీల్దార్ జి. శ్రీనివాస్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో రిటర్నింగ్ ఆఫీసర్లు ఆర్వోలు పాల్గొన్నారు.సమావేశంలో ఎంపీడీవో, తహశీల్దార్ మాట్లాడుతూ.పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి లోపాలకు తావు ఇవ్వరాదని స్పష్టం చేశారు.

## టీఎస్‌యూటీఎఫ్ మహబూబాబాద్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం

- **విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సమస్యలపై కీలక చర్చ డిసెంబర్ 7న**
- **గుండాల రంజిత్ కుమార్ మండల అధ్యక్షులు**
- **టీఎస్‌యూటీఎఫ్ నెల్లికుదురు**
- **కోట జనార్దన్ ప్రధాన కార్యదర్శి టీఎస్‌యూటీఎఫ్ నెల్లికుదురు**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 5:** మహబూబాబాద్ జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశం ఈ నెల 7వ తేదీ ఆదివారం నాడు జరగనుంది. జిల్లాలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం ఈసమావేశమని గుండాల రంజిత్ కుమార్ మండల అధ్యక్షులు టీఎస్‌యూటీఎఫ్ నెల్లికుదురు కోట జనార్దన్ ప్రధాన కార్యదర్శి టీఎస్‌యూటీఎఫ్ నెల్లికుదురు అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకొస్తున్న సంస్కరణలు మరియు వాటి పరిరక్షణ.డి ఏ బకాయిలు పి.ఆర్.సి అమలు అంశాలు.ఉపాధ్యాయులు, ఉద్యోగుల వివిధ బకాయిల విడుదల.ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి, సంఘ భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం.మండల కార్యవర్గ సభ్యులు, అలాగే జిల్లాలోని ఉపాధ్యాయ మిత్రులు ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకునేందుకు, తమ కర్తవ్యాలు నిర్ణయించుకునేందుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని సంఘం కోరుతోంది.

## పాత తండకు కొత్త ఉజ్జ్వలాభివృద్ధి దిశా బాబు రావు సర్పంచ్ నరేష్‌కు శాలువతో సన్మానం

**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 5:** ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన దిశా కమిటీ సభ్యుడు బాబు రావు, పాత తండ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎంపికైన ఇస్లావత్ నరేష్‌ను ప్రత్యేకంగా కలసి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి కొత్త దిశా మార్గదర్శకాన్ని చూపే ఈ కలయిక, ప్రస్తుతానికి మండలంలో చర్చనీయాంశంగా మారింది.ఈ సందర్భంగా బాబు రావు మాట్లాడుతూ,"పాత తండను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లడంలో నరేష్ నాయకత్వం కీలకం. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, శాశ్వత మౌలిక వసతుల నిర్మాణంలో ఏ విషయంలోనైనా నేను ఆయనకు అండగా ఉంటాను" అన్నారు.ఈ కార్యక్రమంలో అనేక స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



## నిరుపమాన సేవకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ వేలూరు శారద

- **ఘనంగా వేలూరు శారద జన్మదిన వేడుకలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి (సాంబ పస్తం),డిసెంబర్5:** లయన్స్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ కు చెందిన జిఎల్టి కోఆర్డినేటర్,ప్రముఖ లయన్ నాయకురాలు అయిన లయన్ డాక్టర్ వేలూరు శారద జన్మదిన వేడుకలు శుక్రవారం తొర్రూర్ పట్టణంలోని ఆమె నివాసంలో అత్యంత ఘనంగా, ఉల్లాసంగా జరిగాయి. సమాజ సేవలో తమదైన ప్రత్యేకతను చాటుకుంటున్న ఈ ప్రముఖ నాయకురాలికి పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు, లయన్స్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.**తొలి అక్షరం పత్రిక తరపున ప్రత్యేక సన్మానం:** ఈ శుభ సందర్భంగా తొలి అక్షరం దినపత్రిక తరపున రాష్ట్ర బ్యూరో,తొర్రూర్ ప్రతినిధి జర్నలిస్టు అయిన పస్తం సాంబ ప్రత్యేకంగా లయన్ డాక్టర్ వేలూరు శారద నివాసానికి విచ్చేశారు.అనంతరం పస్తం సాంబ ఆమెను శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి తమ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ సంస్థ ద్వారా సమాజానికి ఆమె అందిస్తున్న నిస్వార్థమైన సేవలను, నాయకత్వ పటిమను పస్తం సాంబ ప్రత్యేకంగా కొనియాడారు.ఈ సందర్భంగా సాంబ మాట్లాడుతూ... సమాజ సేవారంగంలో లయన్ డాక్టర్ వేలూరు శారద చేస్తున్న కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నిస్వార్థ సేవకు నిదర్శనం లయన్స్ సంస్థలో జిఎల్టి కోఆర్డినేటర్‌గా ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలకు నాయకత్వం వహించారు అని అన్నారు.విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలలో పేద ప్రజలకు అండగా నిలబడటంలో ఆమె చూపిన చొరవ నిజంగా ఆదర్శప్రాయం అని కొనియాడారు. నాయకత్వ పటిమ కేవలం సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా, కొత్త లయన్ సభ్యులను ప్రోత్సహించి, వారికి శిక్షణ ఇవ్వడం లో ఆమె కృషి అభినందనీయం అని అన్నారు.ఆమె నాయకత్వం వందలాది మందికి స్ఫూర్తినిచ్చింది అని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో స్థానం నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడే ఆమె సేవాదృక్పథం కారణంగానే, ఆమె జన్మదిన వేడుకలకు ఇంతటి ఘనమైన స్పందన లభించింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆమె ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ, లయన్స్ సంస్థ ద్వారా మరిన్ని బృహత్తర సేవా కార్యక్రమాలను చేపట్టి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు సాంబ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 320 ఎఫ్ వేలూరు లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల కోసం బలైన బీసీ బిడ్డ... సాయి ఈశ్వర చారి ఆత్మత్యాగం రాష్ట్రాన్ని కదిలించిన విషాద ఘడియ!"

**42% రిజర్వేషన్ మోసం... కాంగ్రెస్ నిర్లక్ష్యమే ఈ అమూల్య ప్రాణానికి కారణం!**

**మలిదశ బీసీ ఉద్యమం తప్పనిసరి" - టీఆర్పీ యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 5:** మహబూబాబాద్ - తెలంగాణ పోరాట చరిత్రలో అమరుడైన శ్రీకాంత్ చారి ప్రాణత్యాగం తర్వాత, అదే నేలపై మరో విషాద ఘడియ చోటుచేసుకుంది. బీసీ హక్కుల కోసం న్యాయం కోరుతూ ఆవేదనతో ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర చారి మరణం రాష్ట్రాన్నే దిగ్భ్రాంతికి గురిచేసింది. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయి చారి కన్నుమూయడం, బీసీ సమాజం ఎదుర్కొంటున్న అన్యాయం ఏ స్థాయికి చేరిందో మరొక్కసారి స్పష్టం చేసింది.**"సాయి చారి మరణం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం"** ఈ ఘటనపై టీఆర్పీ రాష్ట్ర యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ కోసం శ్రీకాంత్ చారి.. బీసీల కోసం సాయి చారి! ఈ యువకుడి ప్రాణత్యాగం బీసీల ఆవేదన, నిరాశ, మూలానికి చేరిన అన్యాయం ప్రపంచం ముందుంచింది. ఇది సాధారణ ఆత్మహత్య కాదు.. ప్రభుత్వం ద్రోహానికి బలి అయిన బీసీ బిడ్డ ప్రాణం!" అని ఆయన మండిపడ్డారు.**"42% రిజర్వేషన్.. ఎన్నికల హామీ మాత్రమే!"**ఎన్నికల సమయంలో బీసీ రిజర్వేషన్ల పేరుతో ఓట్ల కోసం అబద్ధాలు చెప్పి, అధికారంలోకి వచ్చాక వాగ్దానాలన్నీ గాలికొదిలేసిందని కాంగ్రెస్ పార్టీపై అనిల్ కుమార్ మండిపడ్డారు. "కాంగ్రెస్ మోసం, మాట తప్పడం... ఇవే సాయి చారి ఆత్మబలిదానానికి మూలాలు!" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.**బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లోకి చేర్చాలని డిమాండ్** కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి, తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని ఆవశ్యకత ఉందని అనిల్ కుమార్ స్పష్టం చేశారు. "రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీల హక్కులు సురక్షితంగా ఉండాలంటే ఇది తప్పనిసరి!" అన్నారు."సాయి చారి త్యాగం హెచ్చరిక! బీసీ యువజననే మలిదశ ఉద్యమ సారథులు కావాలి!"సాయి చారి త్యాగాన్ని వృథా చేయకుండా బీసీ సమాజం సంకల్పంతో ముందుకు రావాలని, కాంగ్రెస్-బిజెపి పార్టీలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటుతో బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ చేయూతనందించాలి




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 5:** సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ చేతనందించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల రవీంద్రనాథ్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ లో అన్న ప్రసాద వితరణ, ప్రోటీన్స్ పౌడర్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూల్ గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, డాక్టర్ నందనా దేవి, డాక్టర్ మీరాజ్,క్లబ్ సెక్రటరీ మూడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజీనపల్లి శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా...

- **4వ వార్డు అభివృద్ధే నా లక్ష్యం**
- **కీసరి మల్లారెడ్డి 4వ వార్డు అభ్యర్థి**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 5:** వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందినబిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు అభ్యర్థి కీసరి మల్లారెడ్డి శుక్రవారం ఇంటింట ప్రచారం తిరుగుతూ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే 4వ వార్డును అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని. అన్నారు 4వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్నదని ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి వలిగొండ మండలంలోని సంగెం గ్రామ 4వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు 4వ వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా మీకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజాసేవ కోసం మీ కోసం పని చేస్తానని ఆయన అన్నారు

## అంబేద్కర్ వర్ధంతిని జయప్రదం చేయండి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 5:** అంబేద్కర్ వర్ధంతిని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పెట్ల వీరన్న కోరారు. శుక్రవారం ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉండబడిన ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాల దగ్గర వాడ, వాడన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించవలసిందన కోరారు. జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట గల అంబేద్కర్ వద్ద ఉదయం 10 గంటలకు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. యువజన సంఘాలు ఈ కార్యక్రమం నిర్వహించడంలో ముందుండాలని అన్ని సంఘాలను కలుపుకొని ప్రతి ఒక్కరు కూడా నివాళులర్పించే కార్యక్రమం చేయవలెనని కోరారు.

## సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైంది

**- జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్**






సమాజ నిర్మాణంలో జర్నలిస్టు పాత్ర కీలకమైందని జిల్లా ఎస్పీ శబరిష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కట్కూరి ప్రసాద్, సభ్యులు నూతనముగా జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కరించడంలో ముందుండాలని, ఏ సమస్య వచ్చిన తనను కలుసుకోవచ్చన్నారు. దళిత వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి ఇరుకుల కిరణ్ కుమార్, నాయకులు లేత ఆకుల గోపి, మాదాసు మహేష్, గంగుల సంజీవ పాల్గొన్నారు.

## రేపల్లెవాడ సర్పంచ్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఎసిపి వసుంధర యాదవ్ (ఐపీఎస్)



**తొలి అక్షరం/5 డిసెంబర్ ఏన్కూరు:** మండలం రేపల్లెవాడ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఏసిపి వసుంధర యాదవ్ (ఐపీఎస్) నామినేషన్ దాఖలు చేయడానికి వచ్చిన అభ్యర్థులను పలకరించి నామినేషన్ కేంద్రానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఏసిపి నామినేషన్ కేంద్రం ఇరుకుగా ఉన్నట్టుగా చెప్పడం జరిగింది ఎటువంటి సమస్యలు ఉన్నా కానీ ఏన్కూరు ఎస్ హెచ్ ఓ అందుబాటులో ఉంటారు వారికి స్వయంగా ఫోన్ చేసి మీ సమస్యల గురించి తెలపవచ్చు అని ఎసిపి చెప్పడం జరిగింది నామినేషన్ కేంద్రంలో పకడ్బందీగా ఎవరికి ఆటంకం కలగకుండా విధులు నిర్వహిస్తున్న ఏన్కూరు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మాలోత్ శంకర్ నాయక్‌ను ఏసీపి వసుంధర యాదవ్(ఐపీఎస్) అభినందించడం జరిగింది ఎస్ హెచ్ ఓ సంధ్య హాజరు అయ్యారు

## పరిటాల ను సన్మానించిన మారేపల్లి మల్లారెడ్డి సర్పంచ్ అభ్యర్థి కొమ్మాయిగూడెం



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 5:** రామన్నపేట మండలంకొమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మారేపల్లి మల్లారెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించి సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) ఇంటి వద్దకు చేరుకుని గ్రామానికి సేవ చేయడానికి వచ్చిన తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని గీత కార్మిక సంఘం నుంచి మద్దతు తెలుపాలని కోరినారు అనంతరం కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) ను సన్మానించడం జరిగినది

## నిబంధనలు మీరితే ఉపేక్షించేది లేదు: ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 5:** బస్సు డ్రైవర్లు నిబంధనలు మీరు ఉపేక్షించేది లేదని ట్రాఫిక్ ఎస్సై అరుణ్ కుమార్ హెచ్చరించారు. పట్టణ పరిధిలోని పాఠశాల విద్యార్థుల రక్షణ, భద్రతను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీస్ శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులను తరలించే డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడపకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.పరీక్షల్లో ఎవరైనా మద్యం సేవించినట్లు గుర్తించినట్లయితే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, పిల్లల ప్రాణాలకు ప్రమాదం కలిగించే ఏ నిర్లక్ష్యాన్నీ సహించబోమనిహెచ్చరించారు.పాఠశాల బస్సు డ్రైవర్లు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, పిల్లల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా చూడాలని సూచించారు. ఈ డ్రైవ్ లోట్రాఫిక్ కానిస్టేబుల్ భాస్కర్ పాల్గొన్నారు

## ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా...

**బత్తుల జ్యోతి నవీన్ కుమార్, సర్పంచ్ అభ్యర్థి లక్ష్మాపురం**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 5:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి బత్తుల జ్యోతి నవీన్ కుమార్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా గ్రామంలో పారిశుధ్య సమస్య వీధిలైట్ల సమస్య లేకుంటే చేస్తానని వీధి వీధికి సిసి రోడ్లు నిర్మిస్తానని నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తామని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అదే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో ప్రతి విద్యార్థికి మంచి విద్యా అందిస్తానని ఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తేనకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆశీర్వాదంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తారెండు లక్షల రుణమాఫీ ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్లుకేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే చేసింది అని ఒక్కసారి మీ గ్రామ బిడ్డగా ఆలోచించండి లక్ష్మాపురం నుంచి కొత్తగూడెం వరకు సిసి రోడ్డు వేయించిన చరిత్ర అది కేవలం ఎమ్మెల్యే వేముల వీరేశం కు దక్కుతుంది అని ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ బిడ్డగా గ్రామం యొక్క రూపురేఖలు మాపి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది కన్నతల్లి లాంటి గ్రామానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపినారు



## రాజుల కొత్తపల్లి కమలం-కారు కూటమి సర్పంచ్ అభ్యర్థి జనార్దన్ రెడ్డి సరికొత్త జోష్!



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 5:** నెల్లికుదురు మండల కేంద్రంలో రాజుల కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం ఇప్పుడు ఉప్పెనలా మారింది. బీజేపీ–బీఆర్ఎస్ (కమలం–కారు) కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండ జనార్దన్ రెడ్డి ప్రచార పర్వం ఊహించని వేగాన్ని అందుకుని, గ్రామంలో సరికొత్త రాజకీయ శకాన్ని ఆవిష్కరిస్తోంది.జనార్దన్ రెడ్డి తన విజన్‌తో నేరుగా ఓటర్ల గుండెలను తాకుతున్నారు. ఆయన ఇల్లిల్లూ తిరుగుతూ, సమస్యలపై అవగాహన కల్పిస్తూ, ముఖ్యంగా ప్రజలను పీడిస్తున్న 'చెరువు కట్ట' సమస్యకు శాశ్వత పరిష్కారం తన తొలి సంతకమని గంభీరంగా హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న పార్టీ నిర్లక్ష్యాన్ని ఆయన తీవ్రంగా ప్రశ్నిస్తూ, "గ్రామ భవితవ్యాన్ని మార్చేందుకు ఇదే సరైన సమయం! మీ ఓటు కేవలం అభివృద్ధికి మాత్రమే వేయండి" అంటూ ఉద్వేగపూరితమైన పిలుపునిచ్చారు.ఆయన ప్రచారానికి లభిస్తున్న అపూర్వ ఆదరణతో, రాజుల కొత్తపల్లి సర్పంచ్ పీఠం పోరు తీవ్ర రసవత్తరంగా మారింది. జనార్దన్ రెడ్డి జోష్ చూస్తుంటే, ఆయన సర్పంచ్ పీఠం వైపు తుఫానులా దూసుకుపోతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## "సాయి చారి త్యాగం... బీసీల నిదానానికి జ్వాల!

- మలిదశ ఉద్యమ శంఖారావం ఘోషించిన సంపత్ చారి" • 42% రిజర్వేషన్ మోసం బహిర్గతం - బీసీ సమాజం అగ్నికుండంలా లేచింది • "శ్రీకాంత్ చారి తెలంగాణకు ప్రాణం.. ఈశ్వర చారి బీసీల హక్కులకు ప్రాణం!" : తాడూరి సంపత్ చారి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 5:** నెల్లికుదురు మండలంలో సీతారాంపురం గ్రామస్థుడు తాడూరి సంపత్ చారి రాష్ట్రాన్ని కుదిపేసిన సాయి చారి త్యాగంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు."మలిదశ ఉద్యమం అనివార్యం... మా చారీల త్యాగం అప్రతిహతం. తెలంగాణ కోసం శ్రీకాంత్ చారి ఒంటికి నిప్పుపెట్టి కొత్త రాష్ట్రం కోసం దీపం వెలిగించాడు. ఇక బీసీల నిదానానికి మా ఈశ్వర చారి అదే అగ్నిజ్యోతి వెలిగించాడు. మా చారీల త్యాగం తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది," అని సంపత్ చారి భావోద్వేగంతో అన్నారు.**బీసీ హక్కుల కోసం చేసిన సాయి చారి ఆత్మత్యాగం రాష్ట్రాన్ని కుదిపేసింది** గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సాయి చారి కన్నుమూయడం బీసీ సమాజానికి తీరని బాధ.ప్రభుత్వాల నిర్లక్ష్యం, ఎన్నికల ముందు ఇచ్చిన 42% రిజర్వేషన్ హామీని నిలబెట్టకపోవడం... ఇదే ఈ ఘోర పరిణామానికి కారణమని బీసీ వర్గాలు మండిపడుతున్నాయి."ఇది సాధారణ సంఘటన కాదు... బీసీల హక్కుల తాకట్టు పెట్టిన అన్యాయం!"ఎన్నికల సమయంలో కోట్లాది బీసీలను ఆశపెట్టిన రిజర్వేషన్ హామీ ఒక కలగా మిగిలిపోయిందని సమాజం మండిపడుతోంది.సాయి చారి త్యాగం బీసీ యువతను మరింత ఆవేశంతో, ఆవేదనతో రోడ్లపైకి రాబోతోందని నేతలు హెచ్చరిస్తున్నారు.**బీసీ హక్కులకు శాశ్వత పరిష్కారం - షెడ్యూల్-9లో చేర్చే దాకా పోరాటమే** బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, షెడ్యూల్-9లో చేర్చడం ద్వారా బీసీలకు రాజ్యాంగబద్ధ రక్షణ కల్పించాలి అని రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్లు పెరుగుతున్నాయి."సాయి చారి త్యాగం ఒక హెచ్చరిక,,, ఇక బీసీ యువతే ఉద్యమ సారథులు కావాలి. ఈ దఫా పోరాటం వెనక్కి తగ్గదు," అంటూ సంపత్ చారి అన్నారు.

## నెల్లికుదురులో ఎన్నికల ముందస్తు రైతు వేదికలో అధికారుల సమక్షంలో అభ్యర్థులకు విశేష అవగాహన సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 5:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం జరిగిన అభ్యర్థుల అవగాహన సమావేశం ఎన్నికల వేడి వాతావరణాన్ని మరింత రగిలించింది. సీఐ సత్యనారాయణ, ఎస్సై రమేష్ బాబు, ఎంపీడీవో, ఎంఆర్ఓ తదితర అధికారులు ప్రత్యక్షంగా హాజరై అభ్యర్థులతో ముఖాముఖి చర్చ జరపడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఎన్నికల సమయంలో శాంతి భద్రతా చర్యలు, ప్రచార నియమాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పాటించాల్సిన అంశాలు, ప్రజలతో సమన్వయం, అనవసర ఉద్రిక్తతలను నివారించే మార్గదర్శకాలు వంటి కీలక అంశాలపై అధికారులు స్పష్టమైన సూచనలు జారీ చేశారు."ప్రజాస్వామ్యం పవిత్రం... ఎన్నికలు పండుగ! గెలుపు–ఓటములు తర్వాతి విషయాలు, ముందుగా గ్రామాల్లో శాంతి స్థిరత్వం ఉండాలి," అని సీఐ సత్యనారాయణ పాల్గొన్న అభ్యర్థులకు స్పష్టం చేశారు.అభ్యర్థులు కూడా అధికారుల సూచనలను శ్రద్ధగా విని, నిబంధనలకు కట్టుబడి, పరిశుభ్రమైన పోటీ నిర్వహించేందుకు అంగీకారం తెలిపారు.సమావేశానికి అభ్యర్థులే కాకుండా స్థానిక ప్రజలు, కార్యదర్శులు, గ్రామ పెద్దలు కూడా హాజర కావడంతో రైతు వేదిక ఒక్కసారిగా ఎన్నికల చైతన్య కేంద్రంగా మారింది.

## రేపల్లెవాడ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అజ్మీర సురేష్ నామినేషన్

**దళపతి భువనేశ్వర్ రాజు ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది**



**తొలి అక్షరం/5 డిసెంబర్:** రేపల్లెవాడ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అజ్మీర సురేష్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసినారు. అజ్మీర సురేష్ గెలుపు ఖాయం ముందుగా గ్రామస్తులతోని సమావేశమై అందరూ కలిసికట్టుగా పనిచేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కార్యకర్తలను దిశ నిర్దేశం చేసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర సురేష్ సర్పంచ్ అభ్యర్థి కాంగ్రెస్ జిల్లా నాయకులు దళపతి భువనేశ్వర్ రాజు,నిమ్మల నరేందర్, కరియావుల నరసింహారావు, దళపతి వెంకటేశ్వర రాజు కాలంగి వీరభద్రం, తంబళ్ల సామేలు, విజయరావు, సభాష్టిన్, మరియు ఏన్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల నాగేశ్వరరావు ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఓటును నిజాయితీగా వేయాలి

- ప్రలోభాలకి గురై ఓటును అమ్మవద్దు
- అందరు ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలవాలి
- అడిషనల్ డి ఆర్ డివో కోట జంగా రెడ్డి

**మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఓటర్ అవగాహణ ర్యాలీ,మానవహారం, ఓటర్ ప్రతిజ్ఞ**








**తొలి అక్షరం/ఆత్మకూరు:** ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలేక్టర్, డి ఆర్ డి వో ల ఆదేశానుసారం మహిళ సంఘాల సభ్యులతో మండల మహిళ సమాఖ్య కార్యాలయం నుండి గ్రామ పంచాయతీ ప్రధాన కూడలి వరకు ఓటర్ అవగాహాణ ర్యాలీని నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేసి,ఓటర్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డి ఆర్ డి వో కోట జంగా రెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళ నిజాయితీగా ఎటువంటి ప్రలోభాలకి గురి కాకుండా ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలవాలని అన్నారు.కార్యక్రమంలో మండల తహసీల్దార్ లావణ్య, ఎంపిడివో రాములు నాయక్,ఆర్ ఐ మల్లిఖార్జున రావ్, జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి,మండల ఏపీయం గోదాసు నర్సింహ్మా, సీసీ లు అన్నారపు హరిబాబు, జెటంగి కొమురయ్య మండల సమాఖ్య కార్యదర్శి గండు మాధవి,సి వో నల్ల చంద్ర స్వామి,అకౌంటెంట్ యాస మానస,వివోఏ లు మోలుగురి శిరీష, పాశం శ్యామల, తవిటి స్వప్న, వేముల నర్సింహ్మా, కడారి నిర్మల, కొరకొప్పుల సుధాకర్, కే మౌనిక,మర్యాల నాగభూషణం,తీగల భాగ్యలక్ష్మి,ఏనుగు మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ భవాని తండా అభివృద్ధికి దశ

**సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రమేష్ మ్యానిఫెస్టో విడుదల**




దుర్గభవాని గ్రామ పంచాయితీ ప్రజలకు
సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రమేష్ మ్యానిఫేస్టో

1. గ్రామ పంచాయితీ భవనం మూడు తండల పెద్దమనుషుల సమంక్షంలో ఎక్కడ నిర్ధారాం అయితే అక్కడ గ్రామ పంచాయితీ నిర్మించేలా కృషిచేయడం
2. ప్రతి నెల గ్రామ సభా జరిపి అన్ని తండాల సమస్యలపై అభివృద్ధి పై సమీక్షా, ఆరోగ్య శిభిరాలు-గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక సేవలు మరియు మహిళా సంఘాలు భలోపేతం చేయడం.
3. గ్రామ పంచాయతీ లో ఉండే విద్యాలయాలను, దేవాలయలను తనిఖీ చేసి, విద్యార్థుల పట్ల, అధికారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం
4. గ్రామ ప్రజలు స్వతహాగా అభివృద్ధి చెందేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం.
5. గ్రామంలో అప్పడే పుట్టిన ప్రతి ఆడపిల్ల పేరుపై 10,116/- రూపాయలు ఫిక్సుడ్ డిపాజిట్.
6. గ్రామంలో మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు మరియు ప్రతి ఇంటికి ఉచిత మినరల్ వాటర్ సరఫరా.
7. గ్రామంలో పిన్యాతండ దుర్గామాత దేవాలయం నుండి భగ్గతండ వరకు మేయిన్ రోడ్ వెంబడి సోలార్ బల్బులు ఏర్పాటు
8. ప్రతి ఇంటికి సిసి రోడ్ మరియు ఎల్.ఈ.డి లైట్లు తో పాటు డ్రైనేజ్ కాలువ ఏర్పాటు చేయడం.
9. 3 తండాలకు 3 స్టాపులు ఏర్పాటు చేయడం, యువతకు స్వయం ఉపాధి ఉద్యోగ అవకాశ సహాయం.
10. రైతులకు ప్రభుత్వ పదకాలు పూర్తిగి అందేలా చేయడం, 60 సం॥లు నిండిన వారికి పించిని అందేలా చూడడం.

నోట్: గ్రామంలో దొంగతనలను నేరాలను అరికట్టిందుకు సి.సి టి.వి ఏర్పాటు చేయడం.

ఇట్లు
గుగులోతు రమేష్
ఫుట్ బాల్ గుర్తుకే ఓటు
వేసి గేలిపించగలరని మనవి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 5:** నెల్లికుదురు మండలంలోని దుర్గ భవాని తండా గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ అభివృద్ధి ప్రాధాన్యతను ఉద్దేశిస్తూ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రమేష్ తన 'దశ సూత్రాల అభివృద్ధి పథకాన్ని' మంగళవారం ప్రజల సమక్షంలో విడుదల చేశారు. గ్రామ పునర్నిర్మాణంపై దృష్టి సారించిన ఈ పథకం తండా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతీ భవనం నిర్మాణం, విద్యా సదుపాయాల అభివృద్ధి, రోడ్లు–డ్రైనేజీ సమస్యల పరిష్కారం, దేవాలయాల పునర్ వైభవం, పౌరసేవల సరళీకరణ వంటి అంశాలను ఈ మ్యానిఫెస్టోలో రమేష్ స్పష్టంగా వివరించారు. ప్రజలతో నేరుగా అనుసంధానం కోసం ప్రతి నెలా సమస్యల పరిష్కార సమావేశాలను నిర్వహిస్తానని ఆయన వెల్లడించారు.తండా స్థాపన తర్వాత 74 ఏళ్లుగా నెరవేరని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి ) ఏర్పాటును ప్రధాన ప్రాధాన్యంగా తీసుకుంటానని రమేష్ పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.పాలనలో పారదర్శకతను నిరూపించడానికి సర్పంచ్ పదవికి పోటీ చేసే ప్రతి అభ్యర్థి పేరుపై రూ.10,116 ఫిక్స్‌డ్ డిపాజిట్ ఏర్పాటు చేస్తానని రమేష్ ప్రకటించారు. నిధుల వినియోగం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకతకు ఇది నిదర్శనమని ఆయన అన్నారు.రైతుల సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు 60 ఎకరాల వ్యవసాయ భూములకు నీరందించే జల ప్రణాళికను రూపొందించినట్లు రమేష్ వివరించారు. గ్రామంలో పెరుగుతున్న దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఆధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణ, మినీ డ్యామ్ అభివృద్ధి, పరిశుభ్రమైన శౌచాలయాల ఏర్పాటు, యువత ఉపాధి అవకాశాలు వంటి అంశాలు కూడా ఈ దశ సూత్రాల్లో చోటు చేసుకున్నాయి."నిష్పక్షపాత పాలన, పారదర్శక పని తీరుతో దుర్గ భవాని తండా అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాను. ప్రజలు మార్పు కోసం ఫుట్‌బాల్ గుర్తుకు మద్దతు ఇవ్వాలి" అని సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రమేష్ ప్రజలను కోరారు.

## రేపల్లెవాడ సిపిఐ(ఎం) సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన భూక్యా లక్ష్మా

**రేపల్లెవాడ అభివృద్ధి కోసం సిపిఐ ( యం) అభ్యర్థులను గెలిపించండి... భూక్యా వీరభద్రం, దోంతబోయిన నాగేశ్వరరావు**

**తొలి అక్షరం/5 డిసెంబర్:** స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సిపిఐఎం అభ్యర్థి భూక్యా లక్ష్మా తో పాటు 8 వార్డులకు సిపిఐఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరావు లతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, మండల కార్యదర్శి దోంతబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ రేపాల వాడ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థి గతంలో ఎంపీటీసీ సభ్యుడుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు, సిపిఐఎం గెలుపుతోనే రేపల్లెవాడ అభివృద్ధి అవుతుందని అన్ని వరగాల ప్రజలు గెలిపించాలని వారు కోరారు.



# ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం... అభివృద్ధిని చాటుద్దాం

**● మోత్కులగూడెం సర్పంచ్ అభ్యర్థిగా జెట్ల లావణ్య రమేష్**




**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 05:** మోత్కులగూడెం గ్రామంలో స్థానిక ఎన్నికల వాతావరణం మరింత రసవత్తరంగా మారింది. ప్రజల్లో విశ్వాసం, సేవలో నిబద్ధతతో గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జెట్ల లావణ్య రమేష్ సర్పంచ్ పదవికి బరిలోకి దిగారు. ఎన్నో ఒడిదుడుకులు, గతంలో ఎదురైన ఆటంకాలు, అడ్డంకులు మధ్య నిలదొక్కుకుని గ్రామ ప్రజలకు అండగా నిలిచిన ఆయన ఇప్పుడు ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగాలని సంకల్పించారు.ప్రజా నేతకు ప్రజా ఆశీర్వాదం అవసరం. మీ కలలను సాకారం చేసేందుకు సామాన్యుడిగా మీ ముందుకొస్తున్నాను. ప్రోత్సహిస్తే ప్రతిఫలం చూపిస్తానని ఆయన విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పక్కకు తప్పుకోకుండా, ముందుండి పరిష్కారం చూపడంలో జెట్ల లావణ్య రమేష్ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. బెదిరింపులు, ఒత్తిడులు, రాజకీయ కుట్రలు ఎంతటి వచ్చినా తన ధైర్యాన్ని, ప్రజాప్రయోజనాలపై ఉన్న పట్టుదలని ఏదీ తగ్గించలేదని గ్రామ పెద్దలు చెబుతున్నారు.సమాజ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయడం, గ్రామ అభివృద్ధి పై స్పష్టమైన దృష్టితో ముందుకు సాగడం జెట్ల లావణ్య రమేష్ నైజమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.సంక్షేమం,పారదర్శకత ప్రజలకు అందుబాటు ఇవి ఆయన పని తత్వమని యువతరాలు చెబుతున్నాయి.ఉంగరం గుర్తుకు ఓటేసి గ్రామ సేవలో ఆయనకు అవకాశం కల్పించాలని కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పిలుపునిచ్చారు.ప్రజలు ప్రోత్సహిస్తే, ప్రజల సమస్యలకు స్పష్టమైన ప్రతిఫలం చూపిస్తా అని జెట్ల లావణ్య రమేష్ హామీ ఇస్తున్నారు.గ్రామ అభివృద్ధి, నీరు, వీధి లైట్స్, రహదారులు, శానిటేషన్, విద్యా సదుపాయాల పరిరక్షణ ప్రతీ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తానని ఆయన వెల్లడించారు. సాధారణ కుటుంబంలో పెరిగినా, ప్రజాసేవను జీవిత లక్ష్యంగా మార్చుకున్న జెట్ల లావణ్య రమేష్‌కు గ్రామవ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది.అభివృద్ధిని చాటే నాయకుడిని గెలిపించుకుందాం. ఉంగరం గుర్తుకు ఓటేసి ఆశీర్వదిద్దామని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

# వచ్చే ఎన్నికల నాటికి ప్రతి డివిజన్ అభివృద్ధి..

**ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది..**

**ఒక్క చుక్క నీరు నిలవకుండా ప్రత్యేక కార్యాచరణ**

**1000 కోట్లతో మొదటి దశ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు త్వరలో శంకుస్థాపన..**

**రూ.4.26 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..**




**తొలి అక్షరం/వరంగల్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.నియోజకవర్గ పరిధిలోని 54 వ,6వ డివిజన్ లలో రూ.4.26 కోట్లతో మంచి నీటీ పైప్ లైన్,సీసీ డ్రైన్,సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఒకే రోజు సుమారుగా 4 కోట్ల పై చిలుకు నిధులతో ఆయా డివిజన్ లలో పనులు చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే ఆయా డివిజన్ లో పలు కాలనీలో నేరుగా పర్యటిస్తూ పలు సమస్యలు నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.54,6వ డివిజన్ లలో సొంత డివిజన్లు అని రెండు డివిజన్ లలో ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులను చేస్తున్నామని తెలిపారు.రానున్న అతికొద్ది రోజుల్లోనే రూ 1000 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించనున్నారని తెలిపారు.ఆనాడు పీసీసీ హోదాలో హనుమకొండ నగరానికి వచ్చిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో అన్నింటినీ నెరవేర్చే దిశగా పనులు చేపట్టారని అన్నారు.పోచమ్మకుంట శ్మశాన వాటిక మౌలిక సదుపాయాలు అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టితో కిరాయి ఇండ్లలో ఉన్న కుటుంబాలకు మరణం భారం కాకూడదని ప్రత్యేక గదులను ఏర్పాటుచేయడం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు గుంటి రజిత శ్రీనివాస్, చెన్నం మధు,గుంటి స్వప్న,శివాజీ,సుగుణాకర్ రెడ్డి,ప్రదీప్,సతీష్,సత్య నారాయణ,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కాలనీ ప్రజలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు

**పాములపాడు బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు తండు సైదులు గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**పాములపాడు గ్రామంలో ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు బిఆర్ఎస్ పార్టీలో చేరలేదు**

**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణ రెడ్డి**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/డిసెంబర్05:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండలం, పాములపహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు తండు సైదులు గౌడ్ శుక్రవారం కాంగ్రెస్స్ పార్టీలో చేరడం జరిగింది తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు నమ్ముకున్న వారి కోసం పార్టీ కోసం పనిచేశాము కానీ మాకు ఎటువంటి పథకాలు రాలేదు బీసీ బిడ్డ అయిన నాకు గత మా ప్రభుత్వంలో పథకాలు కూడా రాకుండా చేశారు కావున కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ముగ్ధుడినై ఈరోజు పార్టీలో చేరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సబ్బు హరికృష్ణారెడ్డి , మాట్లాడుతూ కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు సత్తిరెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అతని వెంట కాంగ్రెస్ పార్టీ ఒక కార్యకర్త కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరలేదు. కావున బిఆర్ఎస్ నాయకులు తప్పుడు మాటలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాంద్ర గిరి యాదవ్ , మాజీ సర్పంచ్ పోలిశెట్టి ఉపేందర్ ,ప్రధాన కార్యదర్శి మామిడి సైదులు ,సీనియర్ నాయకులు జెర్రిపోతుల లింగయ్య , కునుకుంట్ల జానయ్య , రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దామెర్ల అశోక్ , సిపిఎం సీనియర్ నాయకులు బంటు రామచంద్రు మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఈసారపు సత్తెమ్మ పాల్గొన్నారు

# ఓటు వేసే బాధ్యత మీది.. అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది

**● రాయికల్ సర్పంచ్ అభ్యర్థి కే. జ్యోతి శ్రీనివాస్**






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 05:** రాయికల్ గ్రామంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఏ పదవి లేకుండానే ప్రజలకు అండగా ఉండటం ద్వారా జ్యోతి శ్రీనివాస్ ప్రజల్లో విశేషమైన ఆదరణను సంపాదించారు.నిస్వార్థ సేవను ధ్యేయంగా చేసుకున్న ఆయన గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ స్తంభాల అమరిక, విద్యా వ్యవస్థ అభివృద్ధి వంటి అనేక సేవలను స్వయంగా ముందుండి పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు.మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు అనే పేరును సంపాదించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న జ్యోతి శ్రీనివాస్, ఎమ్మెల్యే సహకారంతో ఏ పదవి లేకుండానే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాంటి నాయకుడికి అధికార పదవి లభిస్తే రాయికల్ గ్రామం మరింత వేగంగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ప్రజలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.సామాజిక సేవలో నిరంతరం ముందుండే నాయకత్వం,గ్రామ సమస్యల పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం,అభివృద్ధి పట్ల అంకితభావం అన్ని సుగుణాలు కలిసి జ్యోతి శ్రీనివాస్‌ను సర్పంచ్ పదవికి అర్హుడిగా నిలబెట్టాయి. ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభిమానులు కార్యకర్తలు పిలుపునిచ్చారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన గరిక సత్యనారాయణ

**● సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట ● ఉదయం పద్మశాలి కాలనీ, మైనారిటీ కాలనీ ● మధ్యాహ్నం పట్టణ కేంద్రంలోని మసీదుల్లో సాయంత్రం గౌండ్లవాడ, ఎస్సీ కాలనీలో ప్రచారం నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిగరికె సత్యనారాయణ .**









**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 5:** ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టె సంతోష్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, జెల్ల వెంకటేశం, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అకరం, గోదాసు శ్రీమన్నారాయణ, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ: మానసిక దివ్యాంగులకు ప్రేమ,చేయూత కావాలి



**తొలి అక్షరం/వరంగల్ :** మానసిక దివ్యాంగులకు ఇతరులతో సమానంగా అన్ని హక్కులు ఉంటాయని, ముఖ్యంగా వారికి కావాల్సింది ప్రేమ,చేయూత అని బీజేపీ సీనియర్ నాయకురాలు, జిల్లా అధ్యక్షులు రావు పద్మ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండలోని స్పందన మానసిక వికాస కేంద్రంలో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల హక్కుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రావు పద్మ, ప్రత్యేక గౌరవ ఆత్మీయ అతిథిగా డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అన్ని హక్కులు ఉంటాయని, ముఖ్యంగా ఆస్తి హక్కు కూడా ఉంటుందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, వారికి ప్రేమను పంచాలని కోరారు. వారి గుర్తింపు కార్డులు, పెన్షన్ కార్డుల ప్రక్రియను సులభతరం చేయాలని, మానసిక నిపుణులు వారిని సందర్శించి సేవలు అందించేలా సంబంధిత అధికారులను కోరుతామని హామీ ఇచ్చారు. మానసిక దివ్యాంగులైన చిన్నారులకు ఎలాంటి అవసరాలు ఉన్నా వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. కేయూ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవ అని అన్నారు. మానసిక దివ్యాంగుల హక్కులను కాపాడటం మన బాధ్యత అని తెలిపారు. వారిని హేళన చేయడం,పిచ్చి వారు అనడం,కొట్టడం లేదా కట్టివేయడం చేస్తే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. దివ్యాంగుల సేవ దైవసేవ అని, ప్రతి ఒక్కరూ ప్రేమతో వారికి సహాయ సహకారాలు అందించాలని, వారికి అందరిలా అన్నీ హక్కులు ఉంటాయని పునరుద్ఘాటించారు. హన్మకొండ జిల్లాలోని దివ్యాంగుల సంస్థలన్నీ ఒక వేదిక మీదికి వచ్చి తమ సమస్యలు వివరిస్తే ఫలితాలు బాగుంటాయని సూచించారు. పిల్లలకు ఓర్పుతో విద్య నేర్పుతూ, మానసిక పరిపక్వత వచ్చేలా కృషి చేస్తున్న సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లల పాటలు, డ్యాన్సులు అందరిని అలరించాయి. అనంతరం వారికి బహుమతులు అందించారు, పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావు పద్మ, డాక్టర్ అనితా రెడ్డితో పాటు సంస్థ నిర్వాహకులు సుచరిత, రాజేందర్ రెడ్డి, వసుధ, హరిత తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట ప్రజలకు ముందుకు సామాన్యుడు



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 5:**
రామన్నపేట వాస్తవ్యులు గమనించాల్సిన విషయం స్థానికుడు ఏ సమస్య ఉన్న నేనున్నానని మీ ముందుకు వచ్చే ఉద్యమకారుడు ఎండి ఫజల్ బేగ్ తెలుగుదేశం పార్టీ నుండి అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాడు దయచేసి మీ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకుంటారని మనవి. డబ్బు ఉన్నవాళ్లు ఒక్కరోజు ఓటుకు డబ్బులు ఇస్తారు అవి ఒక్కరోజు మనం తినే తిండి ఖర్చు కాదు అలాంటప్పుడు మనం వేసే ఓటు ఆలోచనతో కూడిందై ఉండాలి ఆలోచనతో వెయ్యాలి డబ్బును ఓడించి సామాన్యుని గెలిపించాలి.

# కాకతీయ హైస్కూల్ విద్యార్థులను ప్రశంసించిన డీఈఓ



**తొలి అక్షరం/భూపాలపల్లి జిల్లా :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) కార్యక్రమంలో చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుకు ప్రశంసలు లభించాయి. కాకతీయ హైస్కూల్ విద్యార్థులు "సుస్థిర వ్యవసాయం" అనే అంశంపై తమ ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయమే దేశానికి వెన్నెముక లాంటిదని, అటువంటి ముఖ్యమైన అంశంపై ప్రాజెక్టును రూపొందించిన విద్యార్థులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ తెలియజేశారు.

# ఏసీబీ వలలో హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**రూ.60 వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**



**తొలి అక్షరం/హనుమకొండ జిల్లా :** హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్. జిల్లా ఇంచార్జి విద్యాశాఖ అధికారి వెంకటరెడ్డి లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడడం కలెక్టరేట్ లో సంచలనం సృష్టించింది. విద్యాశాఖకు సంబంధించిన వ్యవహారంలో రూ.60 వేలు లంచం డిమాండ్ చేయడంతో పాటు జూనియర్ అసిస్టెంట్ ద్వారా డబ్బులు తీసుకున్నట్లు సమాచారం. ఏసీబీ అధికారులు వెంకటరెడ్డితో పాటు ఆయనకు సహకరించిన మరి కొంతమంది ఉద్యోగులను కూడా విచారిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం కలెక్టరేట్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు.అడిషనల్ కలెక్టర్,ఇన్చార్జి డీఈవో గా ఉన్న వెంకట్ రెడ్డిని ట్రాప్ చేసిన ఎసిబి..కొత్తూరు హై స్కూల్ అనుమతి పునరుద్ధరణకు 60000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు ఆయనతోపాటు జూనియర్ అసిస్టెంట్ మనోజ్ ను కూడా పట్టుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు.

# కాంగ్రెస్ పార్టీకీ నీలం నరేందర్ రాజీనామా

**తొలి అక్షరం:వలిగొండ డిసెంబర్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన వలిగొండ మాల మహానాడు మండల మాజీ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ పోలేపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక మాజీ భువనగిరి శాసనసభ్యులు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది జరిగింది. బిఆర్ఎస్ పార్టీ మండల బిసి సెల్ ప్రచార కార్యదర్శి గాజుల ఆంజనేయులు మత్స్యగిరిగుట్ట మాజీ ఆలయ ధర్మకర్త గుండు స్వామి మాజీ సర్పంచ్ సంగిశెట్టి లక్ష్మమ్మ చంద్రయ్య పార్టీ నాయకులు సంగపాక స్వామి నీలం రాములు వడ్డేబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# జెట్ట రమేష్ లావణ్య ఉంగరం గుర్తుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం

**• రెండో వార్డు నెంబర్ 2వ వార్డ్ అభ్యర్థి జెట్ట నాగేషా**






**తొలి అక్షరం/నందిగామ,డిసెంబర్ 05:** నందిగామ మండల పరిధిలోని మోత్కూల గూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జెట్ట లావణ్య రమేష్ ఉంగరం గుర్తుకు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని 2వ వార్డ్ అభ్యర్థి జెట్ట నాగేష్ గౌను గుర్తుకు,మన ఓటు వేసి విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, శుద్ధి నీటి సమస్యలు, రోడ్డు విస్తరణ, కాలువల నిర్మాణం వంటి అంశాలను ప్రజల ముందుంచి మద్దతు కోరారు. ఈ ప్రచారంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు సహకరించారు. ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు తమ మద్దతు అందజేస్తామని గ్రామ ప్రజలు హామీ ఇచ్చారు.

# విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

**• అనసత్వముగా వ్యవహరిస్తే భవిష్యత్తుకే ప్రమాదం**

**• పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/మహబూబాబాద్ డిసెంబర్ 5:** విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. పేరెంట్స్ డే ను పురస్కరించుకొని శుక్రవారం మహర్షి విద్యాలయాలో పాఠశాల కరస్పాండెంట్ మలిగిరెడ్డి సుధా అర్జున్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రధానంగా సెల్ ఫోన్ వినియోగంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని, వాటి వినియోగం సక్రమంగా ఉపయోగించుకుంటే ప్రయోజనమే, వాటి వ్యామోనికి లోనైతే కుటుంబాలు చిన్న బిన్నం కాక తప్పదని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త కలిగి ఉండాలని, సెల్ ఫోన్ పై అవగాహన కలిగే వరకు వాటికి వారిని దూరంగా ఉంచాలని సూచించారు. తల్లిదండ్రులు ఏ విధంగా వివరిస్తారు అనే విషయాన్ని పిల్లలు గమనిస్తూ ఉంటారని వాటిని గ్రహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణ పెంచాలని కుటుంబానికి, సమాజానికి ప్రయోజకుల ఏవిధంగా వారిని తీర్చిదిద్దాలని దానికి తల్లిదండ్రులే బాధ్యతగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో పాఠశాల డైరెక్టర్లు మలిగిరెడ్డి అర్జున్ రెడ్డి, సిహెచ్ దేవి రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సూర్య కుమారి, పట్టణ ఎస్సై ప్రశాంత్, పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణ్ కుమార్, వ్యాఖ్యాతలుగా ఉపాధ్యాయులు ప్రవీణ్, హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కత్తెర గుర్తుకు ఓటేద్దాం.... ప్రగతిని పరుగులు పెట్టిద్దాం

**మోత్కులగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శైలజ రాజు**




**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 05:** నందిగామ మండలం మోత్కులగూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శైలజ రాజు బరిలోకి దిగారు. ప్రజా సేవ చేయాలనే ఎజెండాతో మీ ముందుకు వచ్చామని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో ఒక్క ఓటు ఐదేళ్ల గ్రామ భవిష్యత్తును నిర్ణయిస్తుందని, ప్రజలు తమ ఓటును జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మోత్కులగూడ గ్రామంలోని రైతులు తమకు సరైన సౌకర్యాలు,రోడ్ల మరమ్మత్తు, పారిశుద్ధ్య ప్రణాళికలు అవసరమని చెబుతున్నారు. యువత ఉపాధి అవకాశాలు, మహిళలు ఆరోగ్య కేంద్రాల మెరుగుదలకు కృషి చేస్తామని అన్నారు. ప్రజాసేవ చేయాలనే ఆశయంతోనే మీ ముందుకు వస్తున్నాను. మన గ్రామం మారాలంటే, మన పిల్లల విద్య, రైతులకు నీటి సౌకర్యాలు, మహిళలకు ఆరోగ్య సేవలు, రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి. ఓటు వేసి గెలిపిస్తే, మన గ్రామం పూల బాటలా మారుతుంది. మన అందరి అక్క, చెల్లి, అమ్మలా పని చేస్తానని శైలజ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేను ఊహించలేదు రూ.50 లక్షలు ఇస్తారని..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**నాట్కో కంపెనీ ఔదార్యం..**

**షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి 50 లక్షల భారీ విరాళం**

**"ఎమ్మెల్యే శంకరుడి" సేవలకు ముగ్ధులై భారీ విరాళం అందజేసిన యాజమాన్యం**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 05:** నేను ఊహించలేదు నా సంకల్పానికి 50 లక్షల రూపాయలు ఇస్తారని..నా స్వార్థం లేదని గ్రహించారు నన్ను మంచి పని కోసం ప్రోత్సహించారు అది చాలు అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" సంతోషం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వీలపల్లి శంకర్ ఆధ్వర్యంలో కొట్టాది రూపాయలు వెచ్చించి అందరి విరాళాల ద్వారా భారీ ఎత్తున భవనాన్ని నిర్మిస్తున్న సంగతి విధితమే. అయితే ఈ కళాశాల కోసం ఇప్పటివరకు ఎందరో స్వచ్ఛందంగా విరాళాలను పెద్ద ఎత్తున ప్రకటించారు. అయితే మొట్టమొదటిసారి ఈ ప్రాంతంలో ఉన్న నాట్కో పరిశ్రమ యాజమాన్యం స్పందించి ఏకంగా 50 లక్షల రూపాయల భారీ విరాళాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా చెక్కును అందించడం విశేషం. శుక్రవారం నాట్కో కంపెనీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, మేనేజర్ సత్యనారాయణ చేతుల మీదుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు 50 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల నిర్మాణాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వయంగా వారికి చూపించారు.

**నా స్వార్థం లేదని గ్రహించారు** కళాశాల నిర్మాణం కోసం అహర్నిశలు పాటుపడుతున్నానని ఇందులో నా స్వార్థం ఏమీ లేదని గ్రహించిన నాట్కో యాజమాన్యం 50 లక్షల రూపాయలు భారీ విరాళంగా అందజేయడం ఊహించనీ పరిణామమని ఎమ్మెల్యే అన్నారు. నాట్కో పరిశ్రమ ఈ ప్రాంతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఎన్నో నిర్వహించిందని కొత్తూరు ఉమ్మడి మండలంలో ఎన్నో ఉన్నతమైన పాఠశాలలు ఇతర విద్య మౌలిక సదుపాయాలు కల్పించిందని ఇంకా అనేక సామాజిక సేవలు ఔషధ రూపంలో ఇంకా ఇతర వస్తు రూపేనా చేసిన సందర్భాలు ఉన్నాయని అయితే పేద విద్యార్థుల కోసం కార్పొరేట్ స్థాయిలో నిర్మిస్తున్న కళాశాల భవనం గురించి తెలుసుకున్న నాట్కో యాజమాన్యం స్పందించి తన సంకల్పానికి సహకారం అందజేసేలా పెద్ద ఎత్తున 50 లక్షల విరాళం ప్రకటించడం గొప్ప విషయం అని ఆ కంపెనీకి ఈ ప్రాంత ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. నాట్కో కంపెనీ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఆయనప్పటికీ కొంతమంది కంపెనీపై లేనిపోని అవాకులు చావాకులు మాట్లాడతారని ఇవి సరికావని వారు చేసే సామాజిక సేవ కార్యక్రమాలు కూడా చూడాలని పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే శంకర్ సంకల్పం గొప్పది** ఎమ్మెల్యే శంకర్ ఎంతో గొప్ప ఉద్దేశంతో ఈ ప్రాంత నిరుపేద విద్యార్థులకు సకల సౌకర్యాలు సదుపాయాలు కల్పించాలన్న మంచి సంకల్పంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని దాతల సహకారంతో కడుతున్నారని ఇది తమకు ఎంతో నచ్చిందని నాట్కో కంపెనీ ప్రతినిధులు లక్ష్మీనారాయణ సత్యనారాయణలు మీడియాతో అన్నారు. శుక్రవారం వారు ఎమ్మెల్యేకు 50 లక్షల చెక్కు అందజేసిన అనంతరం మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు తాము ముద్దుల అయ్యామని ఇంకా తమ అసోసియేషన్ తరపున కూడా వీలైనంత సహకారం అన్ని విధాలు అందజేస్తామని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వ %శీ%,చెంది తిరుపతి రెడ్డి,సాయి కృష్ణ, మహ్మద్ ఇబ్రహీం,శ్రీనివాస్ యాదవ్, రాజేందర్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, సీతారాములు అర్జున్ లక్ష్మణ్ మాణిక్యం లింగారెడ్డి గూడ అశోక్ సోలీ పూర్ అనిల్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో, ఎంఎంటీఎస్ రెండవ దశల ప్రాజెక్టులకు అనుమతులివ్వండి

**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**






**తొలి అక్షరం/ఖమ్మం డిసెంబర్ 5:** హైదరాబాద్ మెట్రో, మల్టీ మోడల్ ట్రాన్స్ పోర్ట్ సిస్టం (ఎంఎంటీఎస్) రెండింటి రెండవ దశల ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు మంజూరు చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పదవీ కాలంలో రాష్ట్రంతో పాటు హైదరాబాద్ గొప్పగా అభివృద్ధి చెందిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్యసభలో శుక్రవారం జీరో అవర్ లో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగరంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్య తెలంగాణ ప్రజల దైనందిన జీవితాలను నేరుగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండడం, చేపట్టిన సంస్కరణలు, మంత్రి కె.టి రామారావు కృషితో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంతో ఐటీ, ఫార్మా రంగాలు పురోభివృద్ధి చెంది హైదరాబాద్ విశ్వనగరంగా రూపుదాల్చిందని ఎంపీ రవిచంద్ర వివరించారు. దీంతో, వాహనాల సంఖ్యతో పాటు రాకపోకలు బాగా పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. తమ పార్టీ పాలనలో నగరంలో రద్దీ బాగా ఉన్న చోట్ల రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్స్, అండర్ పాసుల నిర్మాణాలు జరిగాయని వద్దిరాజు పేర్కొన్నారు. రోజురోజుకు వాహనాల రాకపోకల వల్ల ట్రాఫిక్ రద్దీ బాగా పెరిగిందని వివరించారు. ట్రాఫిక్ సమస్య కారణంగా వాహన దారులు, ప్రయాణీకులు వ్యయ ప్రయాసాలకు ఓర్చి తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వస్తున్నదని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ సమస్య సత్వర పరిష్కారానికి గాను పెండింగులో ఉన్న మెట్రో ఫేజ్ -2, ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రాజెక్టుల నిర్మాణానికి అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుల పనులు పూర్తవుతేనే ఎయిర్‌పోర్ట్ రూట్, ఐటీ కారిడార్, పెరుగుతున్న బయట ప్రాంతాలు సరైన రీతిలో కనెక్ట్ కావడం జరుగుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఈ రెండు ప్రాజెక్టుల పనులు పెండింగులో ఉన్నందున హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ రద్దీ భరించలేని స్థాయికి చేరుకుంటున్నదని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఎంపీ రవిచంద్ర ప్రసంగానికి అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. వాహనాదారులు, ప్రయాణీకులు, పర్యాటకులు గంటల కొద్దీ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయి తమ విలువైన కాలాన్ని, డబ్బును కోల్పోవాల్సి వస్తుండడం విచారకరమన్నారు. ఈ కారణాలతో హైదరాబాద్ ఐటీ రంగంలో మందగమనంతో పాటు రిక్రూటుమెంట్స్ తగ్గించాయని, కొన్ని కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను కూడా తగ్గిస్తున్నాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పెట్టుబడులు కూడా గత సంవత్సరాలతో పోలిస్తే తగ్గాయని, దీనివల్ల యువ ఇంజనీర్లు, కొత్త గ్రాడ్యుయేట్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారని ఎంపీ రవిచంద్ర వివరించారు. హైదరాబాద్ నగరం దేశానికి ప్రముఖ ఐటీ, ఇన్నోవేషన్ హబ్ గా పేరొందిన విషయం మనందరికి తెలిసిందేనని ఆయన చెప్పారు. ఈ మహానగరం మరింత గొప్పగా ఎదగాలంటే, ప్రజా రవాణా వ్యవస్థ కూడా మరింత బలోపేతంగా రూపుదాల్చాల్సి ఉందన్నారు. ఈ దృష్ట్యా హైదరాబాదు మెట్రో ఫేజ్-2 ని వెంటనే ఆమోదించాలని, ఎంఎంటీఎస్ ఫేజ్-2 పనులు పూర్తయ్యేలా, ఐటీ రంగానికి మరిన్ని పెట్టుబడులతో పాటు ప్రోత్సాహాకాలిచ్చి ఉద్యోగావకాశాలు పెంచేలా సత్వరమే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఎంపీ రవిచంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం :** హైదరాబాద్ మెట్రో ఫేజ్ -2, ఎంఎంటీఎస్ ఫేజ్ -2 ప్రాజెక్టులను వెంటనే చేపట్టాల్సిందిగా కోరుతూ రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్లమెంట్ ప్రాంగణంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

# అభివృద్ధి నా ధ్యేయం, మళ్లీ అవకాశం ఇవ్వండి : కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ-సురేష్







**తొలి అక్షరం/ములుగు, డిసెంబర్ 5 :** ములుగు జిల్లా మమ్మద్ గౌస్ పల్లి గ్రామ పంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గోల్కొండ శైలజ-సురేష్, 9వ వార్డు అభ్యర్థి మచిక రవి, 10వ వార్డు అభ్యర్థి గాజుల సునీత-సాంబయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని 9వ, 10వ వార్డులలో ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మద్దతు కోరారు. ప్రచారంలో గోల్కొండ శైలజ-సురేష్ మాట్లాడుతూ నా సర్పంచ్ పదవీకాలంలో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశాను అని, రహదారుల మెరుగుదల, తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజ్ పనులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశాను అని, మీ ఆశీస్సులతో మరోసారి అవకాశం ఇస్తే మిగిలిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యంగా పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. 9వ వార్డు అభ్యర్థి మచిక రవి, 10వ వార్డు అభ్యర్థి గాజుల సునీత-సాంబయ్యలు తమ తమ వార్డుల్లో ప్రజలను కలుసుకుని శుభ్రత, మౌలిక వసతులు, చెత్త సేకరణ, వీధిదీపాలు, తాగునీటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రచార బృందానికి స్థానికులు సానుకూల స్పందన ఇవ్వడం గమనార్హం. అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చాయి.

# ఫైనల్ మ్యాచ్‌కు పెద్ద మార్పులు!

## ప్రసిద్ధ్ కృష్ణకు ఉద్వాసన పలికే చాన్స్
## నితీష్ కుమార్ రెడ్డికి అవకాశం!!
## నేడు దక్షిణాఫ్రికాతో భారత్ మూడో వన్డే

భారత్– దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. విశాఖపట్నంలో జరిగే మూడో, చివరి వన్డే రెండు జట్లకు 'డూ ఆర్ డై' మ్యాచ్ అవుతుంది. మొదటి మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత, భారత్ రెండో వన్డేలో ఘోరంగా దెబ్బతింది. దక్షిణాఫ్రికా 359 పరుగుల భారీ లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ కెప్టెన్సీలోని జట్టుపై ఒత్తిడి రెట్టింపు అయింది. రెండో వన్డేలో భారత బౌలర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ. 8.2 ఓవర్లలో 85 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. అతని ప్రదర్శన మొత్తం సిరీస్‌లో సాధారణంగా ఉంది. నిరంతరం పరుగులు ఇవ్వడం, ఎటువంటి ప్రభావాన్ని చూపించలేకపోవడంతో, సెలెక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు మార్పులకు మాత్రమే అవకాశం ఉంది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో ప్రసిద్ధ్ కృష్ణను జట్టు నుంచి ఉద్వాసన పలకాలని భావిస్తున్నారు.నివేదికల ప్రకారం, అతని స్థానంలో యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. నితీష్ రెడ్డి దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. డెత్ ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంతో పాటు వికెట్లు తీసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉన్నాడు. విశాఖపట్నం పిచ్ బ్యాటింగ్‌కు సహకరిస్తుంది. కాబట్టి, జట్టుకు బ్యాటింగ్‌లో లోతును అందించగల ,బౌలింగ్‌లో ఆరో ఆప్షన్‌గా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం. గత రెండు మ్యాచ్‌లలో టీమ్ ఇండియా చివరి ఓవర్లలో పరుగులు సాధించడంలో ఇబ్బంది పడింది. అటువంటి పరిస్థితిలో, నితీష్ రెడ్డిని చేర్చడం భారత బ్యాటింగ్‌కు బలాన్ని చేకూరుస్తుంది. జట్టు సమతుల్యతను కూడా మెరుగుపరుస్తుంది.ప్రసిద్ధ్ కృష్ణను తొలగిస్తే, బౌలింగ్ యూనిట్ ఈ విధంగా ఉండవచ్చు, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీష్ రెడ్డి ఆరో బౌలర్‌గా ఉంటారు. ఈ కలయిక జట్టుకు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో స్థిరత్వాన్ని అందిస్తుంది. ఆఖరి వన్డేలోనూ టీమిండియా తుది జట్టులో మార్పులు చేసే అవకాశం లేదు. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాన్ని రుతురాజ్ గైక్వాడ్ అందుకున్నాడు. అద్భుత సెంచరీతో ఆకట్టుకున్నాడు. దాంతో రిషభ్ పంత్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో వచ్చిన అవకాశాలను యశస్వి జైస్వాల్ అందిపుచ్చుకోలేక పోయాడు.వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. అయితే మూడో వన్డేలో అతనికి ఆఖరి అవకాశం దక్కనుంది. ఒకవేళ జైస్వాల్‌ను తప్పించాలనుకుంటే రుతురాజ్ గైక్వాడ్‌ను ఓపెనర్‌గా ఆడించాల్సి ఉంటుంది. ఆ సాహసం గంభీర్ చేయకపోవచ్చు. ఇప్పటికే బ్యాటింగ్ ఆర్డర్‌లో చేసిన ప్రయోగాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొలి రెండు వన్డేల్లో సుందర్ అంచనాలను అందుకోలేకపోయాడు. కేఎల్ రాహుల్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. రవీంద్ర జడేజా ఫినిషర్ పాత్ర పోషించాల్సి ఉంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ సత్తా చాటాలి. రెండో వన్డేలో విఫలమైన భారత పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా , ప్రసిధ్ కృష్ణ మెరుగ్గా బౌలింగ్ చేయాలి. ఫీల్డింగ్ కూడా మెరుగుపడాలి. అప్పుడే భారత్‌కు విజయం సాధ్యమవుతుంది. బెంచ్ ప్లేయర్లు ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, తిలక్ వర్మలకు నిరాశే ఎదురవ్వనుంది. ఇక విశాఖపట్నంలో వన్డే ఫార్మాట్‌లో భారత జట్టు రికార్డు అద్భుతంగా ఉంది. టీమ్ ఇండియా ఈ మైదానంలో



ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 7 మ్యాచ్‌లలో భారత జట్టు విజయం సాధించగా, రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్‌లో ఫలితం రాలేదు. స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ పిచ్‌లో అత్యధిక స్కోర్లు భారత్ జట్టువే. డిసెంబర్ 18, 2019న భారత్ వెస్టిండీస్‌పై 5 వికెట్ల నష్టానికి 387 పరుగులు చేసింది. అదేవిధంగా, ఏప్రిల్ 5, 2005న పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 9 వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసింది. రెండు మ్యాచ్‌ల్లోనూ భారత జట్టు విజయం సాధించింది. అత్యల్ప స్కోరు రికార్డు న్యూజిలాండ్‌పై ఉంది. అక్టోబర్ 29, 2016న భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 79 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో అత్యల్ప స్కోరు భారత్‌ది. మార్చి 19, 2023న ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 117 పరుగులకు ఆలౌట్ అయింది. పరుగుల తేడాతో అతిపెద్ద విజయాన్ని భారత్ 2016లో న్యూజిలాండ్‌పై నమోదు చేసింది. భారత జట్టు 190 పరుగుల తేడాతో గెలిచింది. వికెట్ల తేడాతో అతిపెద్ద విజయం ఆస్ట్రేలియా పేరున ఉంది. ఆస్ట్రేలియా 2023లో భారత్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది. తుది జట్టు(అంచనా)రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్, వాషింగ్టన్ సుందర్/నితీష్ కుమార్ రెడ్డి/, కేఎల్ రాహుల్(కెప్టెన్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ప్రసిధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా.ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, నితీష్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ

# కోహ్లీ, రోహిత్‌తో పెట్టుకోవద్దు

- గంభీర్‌ను హెచ్చరించిన మాజీ కోచ్ రవిశాస్త్రి




టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో పెట్టుకోవద్దని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను మాజీ కోచ్ రవిశాస్త్రి హెచ్చరించాడు. వ్యక్తిగత అజెండాతో వారిని ఇబ్బంది పెట్టడమంటే కొరివితో తల గోక్కోవడమేనని తెలిపాడు. వాళ్లకు చిర్రెత్తుకొస్తే అందరూ దెబ్బతింటారని వార్నింగ్ ఇచ్చాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ, రోహిత్ శర్మ కేవలం వన్డే ఫార్మాట్‌లోనే ఆడుతున్నారు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. కానీ మరో రెండేళ్ల వరకు జట్టులో కొనసాగుతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో రోహిత్, కోహ్లీకి పడటం లేదనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రవిశాస్త్రి మాట్లాడుతూ.. గంభీర్‌ను హెచ్చరించాడు.'ఆటలో కోహ్లీ, రోహిత్ తాతలు. వైట్‌బాల్ ఫార్మాట్ దిగ్గజాలు. వాళ్లను అనవసరంగా కెలకొద్దు. వాళ్లకు చిర్రెత్తుకొచ్చిందంటే అందరూ దెబ్బతింటారు. అనుభవాన్ని అంగట్లో కొనుక్కోలేం. ఒకరు ఛేజింగ్ కింగ్ అయితే.. మరొకరు మూడు వన్డే డబుల్ సెంచరీలు సాధించాడు.'అని రవిశాస్త్రి చెప్పుకొచ్చాడు. టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌పై విమర్శలు గుప్పించాడు. వారి పేర్లను నేరుగా ప్రస్తావించకుండా పరోక్ష వ్యాఖ్యలు చేశాడు. కెరీర్‌లో పెద్దగా సాధించని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరమని భజ్జీ అభిప్రాయపడ్డాడు. 'ఏం సాధించని కొందరు ఆటగాళ్ల కెరీర్‌లను శాసిస్తుంటారు. నా విషయంలోనూ ఇలా జరిగింది. నా సహచరుల్లో చాలా మందికి ఇలా జరిగింది. చాలా దురదృష్టకరం. దీని గురించి ఎప్పుడూ ఎవరం మాట్లాడం. చర్చించం. విరాట్ కోహ్లీ లాంటి ఆటగాడు మెరుగైన ప్రదర్శన చేస్తుంటే చాలా సంతోషంగా ఉంది. రోహిత్ శర్మ కూడా గొప్పగా ఆడుతున్నాడు. వాళ్లిద్దరూ పరుగులు చేస్తున్నారు. కెరీర్‌లో ఏ ఘనతలు అందుకోని వ్యక్తులు రోహిత్, కోహ్లీ భవిష్యత్తును నిర్ణయిస్తుండటం దురదృష్టకరం.'అని హర్భజన్ సింగ్ తెలిపాడు.

# షమీ, వరుణ్ చక్రవర్తిని ఎందుకు పక్కన పెట్టారు

## మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశ్న

మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ బుధవారం రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో వన్డేలో సమష్టిగా విఫలమైన భారత్ 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 358 పరుగుల భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఈ పరాజయంపై మాట్లాడిన హర్భజన్ సింగ్.. బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై దృష్టిసారించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించాడు.'ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా లేకపోయినా మహమ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించాడు. బుమ్రా ఆడని మ్యాచ్‌లను కూడా భారత్ గెలిచింది. కానీ వన్డేలు, టీ20ల్లో మాత్రం ఫలితం భిన్నంగా ఉంటుంది. ఈ ఫార్మాట్లలో కూడా బుమ్రాకు ప్రత్యామ్నాయ బౌలర్లను కనుగొనాలి. అది స్పిన్నర్ అయినా పేసర్ అయినా వికెట్లు తీయగల బౌలర్‌ను గుర్తించాలి. ఇప్పటికే జట్టులో కుల్దీప్ యాదవ్ స్పిన్నర్‌గా ఉన్నాడు. అతనికి తోడుగా వరుణ్ చక్రవర్తిని కూడా జట్టులోకి తీసుకురావాలి. అతను ఇప్పటికే టీ20ల్లో మెరుగైన ప్రదర్శన చేశాడు. కాబట్టి వన్డేల్లో కూడా అవకాశం ఇవ్వాలి. మహమ్మద్ షమీని ఎందుకు పక్కనపెట్టారో నాకు అర్థం కావడం లేదు. ప్రసిధ్ కృష్ణ జట్టులో ఉన్నాడు. అతను మెరుగైన బౌలర్. కానీ అతను ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ఎంతో మంది మంచి బౌలర్లు ఉన్నారు. బుమ్రా లేకుంటే టీమిండియా బౌలింగ్ బలహీనంగా కనిపిస్తోంది. జస్‌ప్రీత్ బుమ్రా లేకున్నా మ్యాచ్‌లను గెలిపించగల బౌలర్లను జట్టులోకి తీసుకురావాలి. వర్క్‌లోడ్‌లో భాగంగా బుమ్రా వన్డేలు ఆడటం లేదు. మరోవైపు మహమ్మద్ షమీకి అవకాశాలు ఇవ్వడం లేదు. అతను ముస్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్ తరఫున ఆడుతున్నాడు. భారత్ 358 పరుగులు చేసినా ఓడిపోవడం తీవ్రంగా



నిరాశపరిచింది. వికెట్లు తీయడానికి భారత్ ఒక మార్గాన్ని కనుగొనాలి. సొంతగడ్డపై టెస్ట్, వన్డే సిరీస్‌లు చేజార్చుకోకూడదు. ఈ వన్డే సిరీస్ కూడా ఓడిపోతే అభిమానుల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఎట్టి పరిస్థితుల్లో మూడో వన్డేలో భారత్ విజయం సాధించాలి.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఆఖరి వన్డే డిసెంబర్ 6న వైజాగ్ వేదికగా జరగనుంది.

## భారీ రికార్డుకు అడుగుదూరంలో
# రోహిత్ శర్మ




టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ భారీ రికార్డుకు అడుగుదూరంలో ఉన్నాడు. అతడు శనివారం విశాఖ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌లో 27 పరుగులు చేస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల పరుగుల మైలురాయిని పూర్తి చేసుకుంటాడు. ఈ ఘనత సాధించిన నాలుగో భారత ప్లేయర్‌గా రికార్డులకు ఎక్కుతాడు.ఇప్పటివరకూ భారత్ తరపున సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్‌లు మాత్రమే అంతర్జాతీయ క్రికెట్‌లో 20 వేల కంటే ఎక్కువ పరుగులు సాధించారు.రోహిత్ శర్మ ఇప్పటి వరకు 504 అంతర్జాతీయ మ్యాచ్‌లు (67 టెస్టులు, 278 వన్డేలు, 159 టీ20లు)ఆడాడు. 19,973 పరుగులు (టెస్టుల్లో 4301, వన్డేల్లో 11441, టీ20ల్లో 4231) సాధించాడు. మొత్తంగా 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు అతడి ఖాతాలో ఉన్నాయి. మరోవైపు మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రస్తుతానికి 1-1తో సమంగా ఉంది. రాంచీ వేదికగా జరిగిన తొలి మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించగా.. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా గెలుపొందింది. దీంతో విశాఖ వేదికగా జరిగే మూడో వన్డే మ్యాచ్‌లో ఎవరు విజయం సాధిస్తారో వారే 2-1తో తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంటారు. ఈ క్రమంలో ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని ఇరు జట్లు భావిస్తున్నాయి.



## పోలీస్ కమిషనర్‌గా
# రిచా ఘోష్

మహిళల వన్డే ప్రపంచకప్ విజేత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విధ్వంసకర వికెట్ కీపర్ రిచా ఘోష్‌ను వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం.. సిలిగురి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ)గా నియమించింది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టింది. వెస్ట్ బెంగాల్ డీజీపీ(డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) శ్రీ రాజీవ్ కుమార్(ఐపీఎస్) చేతుల మీదుగా రిచా ఘోష్ బాధ్యతలు స్వీకరించింది. పోలీస్ డ్రెస్‌లో రిచా ఘోష్ డీజీపీని కలవగా.. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా వెస్ట్ బెంగాల్ పోలీస్ విభాగం పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. లేడీ సింగం రిచా ఘోష్ అని ఫ్యాన్స్ ఆమెపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. క్రికెటర్ నుంచి పోలీస్ అధికారిగా నియామకమైన రిచా ఘోష్ జీవిత ప్రయాణానికి సంబంధించిన వీడియోను కూడా వెస్ట్ బెంగాల్ పోలీసులు సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత జట్టు విజేతగా నిలవడంలో 22 ఏళ్ల రిచా ఘోష్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. దాంతో వెస్ట్ బెంగాల్ ప్రభుత్వం తమ రాష్ట్ర ప్లేయర్ అయిన రిచా ఘోష్‌కు డీఎస్పీ ఉద్యోగంతో పాటు రూ.34 లక్షల క్యాష్ ప్రైజ్ అందజేసింది.

# అవతార్-3లో వారణాసి స్పెషల్ వీడియో



వారణాసి' సినిమాను దర్శకధీరుడు రాజమౌళి భారీ స్థాయిలో తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని తెలిసినప్పటినుంచే ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఏర్పడింది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం హాలీవుడ్‌లోనూ వైరల్ అవుతోంది. అవతార్ 3 సినిమాలోను 'వారణాసి' సర్‌ప్రైజ్ ఉండనున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. దీంతో ఈ న్యూస్ సోషల్ మీడియాలో షేర్ అవుతోంది.'అవతార్' డైరెక్టర్ జేమ్స్ కామెరూన్ అంటే రాజమౌళికి ఎంత అభిమానమో తెలిసిన విషయమే. సందర్భం వచ్చినప్పుడల్లా జక్కన్న ఆయన గురించి చెబుతూనే ఉంటారు. ఇప్పుడు జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన 'అవతార్ 3' సినిమాలో రాజమౌళి 'వారణాసి' సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ 19న 'అవతార్ 3' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలోనే 'వారణాసి'కి సంబంధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించే ఆలోచన చేస్తున్నట్లు హాలీవుడ్ మీడియా పేర్కొంది. ప్రస్తుతం 'వారణాసి' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో మహేశ్ రుద్ర పాత్రలో నటిస్తున్నారు. విలన్ పాత్ర కుంభగా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనున్నారు. ప్రియాంకా చోప్రా.. మందాకినిగా సందడి చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి లుక్స్‌కూ విశేష స్పందన దక్కింది.

# సైక్ సిద్ధార్థ నుంచి సాంగ్ విడుదల




శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్ధార్థ' వరుణ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతోంది. యామిని భాస్కర్ కథానాయిక. డిసెంబర్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఇందులోని లవ్‌సాంగ్‌ను విడుదల చేశారు. 'ధుమ్ తకుమ్..' అంటూ సాగే ఈ పాటకు కాశర్ల శ్యామ్ లిరిక్స్ రాయగా.. జెస్సీ గిఫ్ట్ ఆలపించారు.

# ఆర్థిక లావాదేవీలపై అనవసర వార్తల తగదు

**త్వరలోనే అఖండ-2 విడుదల ఉంటుదన్న దగ్గుబాటి**




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో భారీ అంచనాల మధ్య రూపొందిన తాజా చిత్రం 'అఖండ 2' విడుదల వాయిదా పడటం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా.. కొన్ని ఆర్థికపరమైన ఇబ్బందుల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ వివాదంపై తాజాగా టాలీవుడ్ అగ్ర నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అయిన సురేష్ బాబు స్పందించారు. 'అఖండ 2' వాయిదాకు గల అసలు కారణాలను బయటపెట్టకుండా అనవసరపు ఊహాగానాలకు తెరదించారు. సైక్ సిద్దార్థ సినిమా కార్యక్రమంలో పాల్గొన్న సురేష్ బాబు 'అఖండ 2' ఇష్యూ గురించి ప్రస్తావిస్తూ.. నేను కూడా ఆ సమస్య గురించి మాట్లాడాటానికే వెళ్లాను. త్వరలోనే 'అఖండ 2' సమస్య పరిష్కారమవుతుంది. అఖండ 2 కి సంబంధించి అన్నీ ఆర్థికపరమైన ఇబ్బందులే అవి బయటకు వెల్లడించకూడదు అని అన్నారు. అలాగే సినిమాకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాల గురించి ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రాస్తున్నారు. ఇది దురదృష్టకరం. ప్రతిఒక్కరూ 'అఖండ 2' రిలీజ్ కాకపోవడానికి ఏవేవో కారణాలు చెబుతున్నారు. అన్ని కోట్లు చెల్లించాలట అని రాస్తున్నారు. అవి అన్నీ అనవసరపు ప్రస్తావనలు అని సురేష్ బాబు స్పష్టం చేశారు. ఆడియన్స్ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమై సినిమా విడుదలవుతుంది. అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

-------------

# పుష్ప-2 విడుదలకు ఏడాది

**ఎమోషనల్ పోస్ట్ చేసిన అల్లు అర్జున్ -విమల్ థియేటర్‌లో పుష్ప-2 టిక్కెట్ల రగడ**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప: ది రూల్' గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌ను అందుకోవడమే కాకుండా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం విడుదలై నేటికి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మూవీని గుర్తుచేసుకుంటూ అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'పుష్ప' ఫ్రాంచైజీ తన జీవితంలో ఒక మరువలేని ప్రయాణంగా మిగిలిందని అల్లు అర్జున్ పేర్కొన్నారు.'పుష్ప' మా జీవితంలో ఐదేళ్ల పాటు సాగిన మరువలేని ప్రయాణంగా నిలిచింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి లభించిన అపారమైన ప్రేమ, శక్తి, మా కళను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి అవసరమైన ధైర్యాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఒక అద్భుతంగా మార్చినందుకు ఈ దేశంలోని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరికీ మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము. నా కళాకారులందరితో, సాంకేతిక నిపుణులతో, మొత్తం యూనిట్‌తో, నిర్మాతలు, పంపిణీదారులు మరియు ముఖ్యంగా మా కెప్టెన్ సుకుమార్ గారితో కలిసి ఈ ప్రయాణంలో నడవడం నాకు దక్కిన గొప్ప గౌరవం. ఈ ప్రయాణంలో భాగమైన మీ ప్రతి ఒక్కరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మరోసారి, హృదయం నిండా కృతజ్ఞతతో ధన్యవాదాలు అంటూ అల్లు అర్జున్ రాసుకోచ్చాడు. ఇదిలావుంటే బాలానగర్ విమల్ థియేటర్‌లో పుష్ప 2 టికెట్ల రగడ కొనసాగింది. పుష్ప 2 రిలీజ్‌కు ఏడాది పూర్తయిన సందర్భంగా విమల్ థియేటర్‌లో పుష్ప 2 సినిమా వేశారు. ఈ నేపథ్యంలో పలువురు అభిమానులకు టికెట్స్ అందలేదు దీంతో ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. టికెట్స్ లేకపోవడంతో ఆగ్రహంతో రెండు వర్గాలకు చెందిన ఫ్యాన్స్ పొట్టుపొట్టు కొట్టుకున్నారు. ఈ ఘర్షణకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# తేరే ఇష్క్ మే తెలుగు ట్రైలర్ విడుదల



కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే'. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఇదే సినిమాను తెలుగులో అమరకావ్యం పేరుతో విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా', 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# ప్రతీ ఏటా జపాన్‌కు వస్తా...

**అభిమానులకు ప్రభాస్ హామీ**



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జపాన్‌లో సందడి చేశారు. ఎస్ఎస్ రాజమౌళి అద్భుత సృష్టి 'బాహుబలి' రెండు భాగాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్కడ ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ నెల 12న ఈ సినిమా జపాన్‌లో విడుదల కానున్న నేపథ్యంలో ఈ స్పెషల్ స్క్రీనింగ్ కోసం ఆ దేశానికి వెళ్లిన ప్రభాస్, అక్కడి అభిమానులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. తన వినయంతో, ఆప్యాయతతో అందరి మనసులు గెలుచుకున్నారు.

ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి ప్రభాస్ మాట్లాడారు. "మీ ప్రేమకు ధన్యవాదాలు. బాహుబలి తర్వాత రాజమౌళి, శోభు, లక్ష్మి అందరూ మీ గురించి చాలా గొప్పగా చెప్పారు. మీరు చాలా మంచి అభిమానులని, ఎమోషనల్ పీపుల్ అని అనేవారు. గడిచిన 10 ఏళ్లుగా జపాన్ గురించి వింటూనే ఉన్నాను. ఎట్టకేలకు మిమ్మల్ని చూశాను. థ్యాంక్యూ" అని అన్నారు.

"జపాన్‌కు వచ్చి మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవాలనేది నా కల. అది ఇప్పుడు నెరవేరింది. లక్ష్మి గారిలాగే నేను కూడా ప్రతీ ఏటా ఇక్కడికి వచ్చి మిమ్మల్ని కలుస్తానని ఆశిస్తున్నాను" అని అభిమానులతో డార్లింగ్ అన్నారు. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' చిత్రాలను కలిపి ఒకే భాగంగా ఈ స్పెషల్ ఎడిషన్‌ను రూపొందించారు. ప్రభాస్ రాకతో భారతీయ సినిమాకు, జపాన్ ప్రేక్షకులకు మధ్య బంధం మరింత బలపడింది.

ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజాసాబ్', 'స్పిరిట్', 'ఫౌజి', 'సలార్: పార్ట్ 2 %-% శౌర్యాంగ పర్వం', 'కల్కి 2898 ఏడీ పార్ట్ 2' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'బాహుబలి' సిరీస్‌లో రానా, అనుష్క, తమన్నా, రమ్యకృష్ణ, సత్యరాజ్, నాజర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించిన విషయం తెలిసిందే.

# చిన్నప్పుడు దేవుడితో గొడవపడేదాన్నని

**- భాగ్యశ్రీ**



యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తన వ్యక్తిగత విశ్వాసాలు, దైవచింతనకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు. చిన్నతనంలో తనకు ఏదైనా కష్టం వస్తే దేవుడినే తన తండ్రిగా భావించి ఆయనతో పోట్లాడేదాన్నని, కానీ ఇప్పుడు ఆ దేవుడి నిర్ణయాలనే పూర్తిగా విశ్వసిస్తున్నానని తెలిపారు. శుక్రవారం నాడు ఓ ఆలయంలో ప్రశాంతంగా ఉన్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో పోస్ట్ చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు."నాకు గుర్తుంది.. చిన్నప్పుడు జీవితంలో ఎలాంటి కష్టం వచ్చినా నేను చేసే మొదటి పని దేవుడితో గొడవపడటమే. ఆయనే నా తండ్రి అన్నట్లు ప్రతీసారి ప్రశ్నించేదాన్ని. కానీ ఇప్పుడు నేను ఓ దశకు చేరుకున్నాను. నాకేది మంచిదో ఆయనకు కచ్చితంగా తెలుసని ఇప్పుడు నేను నమ్ముతున్నాను" అని తన పోస్టులో ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆమె కెరీర్ పరంగా మంచి విజయాలు అందుకుంటున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇటీవల భాగ్యశ్రీ నటించిన 'కాంత', 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రాల్లో ఆమె నటనకు విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో వచ్చిన పీరియడ్ డ్రామా 'కాంత'లో ఆమె పోషించిన కుమారి పాత్రకు విశేషమైన స్పందన లభించింది. ఈ సినిమా విజయంపై ఆమె మాట్లాడుతూ, కష్టపడితే కచ్చితంగా మంచి ఫలితాలు వస్తాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు.నటుడు రానా దగ్గుబాటిని తన గురువుగా అభివర్ణిస్తూ, "మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నిజమైన స్నేహితుడు, మంచి వ్యక్తి. ఈ ప్రయాణంలో మీరు నా గురువుగా ఉండటం నా అదృష్టం. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు" అని తెలిపారు. ఇక తన సహనటుడు దుల్కర్ సల్మాన్‌ను ప్రశంసిస్తూ, "ప్రియమైన దుల్కర్, మీరు నిజమైన 'నడిప్పు చక్రవర్తి'. మీ పక్కన నటించడం గొప్ప అనుభూతి. ప్రతీ ఫ్రేమ్‌లో మీరు అద్భుతంగా కనిపించారు. నటుడిగా మా అందరికీ మీరు ఒక స్ఫూర్తి" అని ఆమె పోస్టులో పేర్కొన్నారు.